Reg. No. 757.

అభినవసరస్వతి

యనునొక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరు.

సంపుటము 14	1922 సం॥ ఏప్రియల్	1 సంచిక

విషయములు

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధా[illegible] రు [illegible] సహాయులకు రు 5 0 0

సా[illegible] చందాదారులకు 3 0 0

చంద్రికా [illegible]ద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాములవారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

పోషకులు.

1 రామసింగుగారు, వెల్లంట్ల సాపురపు సంస్థానము మేనేజరు, నెల్లూరు.
2 జాలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
3 ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు, మర్చెంటు, బెజవాడ.
4 మోతె గంగరాజుగారు-విస్సన్నపేట గుండేపల్లి యెస్టేటుజమీందారు.

---

5 జాగర్లమూడి కుప్పస్వామి నాయుడుగారు, కారంచేడు.
6 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
7 రాయవరపు గవర్రాజుగారు, మూలపేట
8 గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు.
9 కంచుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉర్లాం.
10 కోతా సూర్యనారాయణరావుగారు, మర్చెంటు బెజవాడ.

సహాయులు

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్లూరు సివారు
3 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసుసబ్‌యిన్‌స్పెక్టరు, కార్వేటినగరము
4 పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.
5 జంగంకోట్ల రాజారావుగారు, ఏషియాటిక్ కమర్షల్ ఎష్యూరెన్సుకంపెనిసెక్రెటరి.
6 కొండూరు నారాయణరావుగారు మర్చెంటు, ఏలూరు.
7 చారబుడ్డి రత్నారెడ్డిగారు, న్యాలకోగుల.
8 నెల్లుట్ల నరసింహారావుగారు, జానగాం
9 ములుకుట్ల నరసింహావధానిగారు. దేవాప్పుతరసు ప్రొప్రయిటరు కరూరు

---

1 పిల్లలమఱ్ఱి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
2 వావిళ్ల వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.
3 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.
4 మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లబల్లి.
5 నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.
6 శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.
7 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
8 గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబుయిన్‌స్పెక్టరు, గుంటూరు.
9 లింగా వెంకటరెడ్డి దేశముఖుగారు కుందవరము.
10 తంగెడ నరసింహారావుగారు, కరణం, మాజంపాడు.
11 నారాయణరావు గారు, దాతారుపల్లె.

అభినవసరస్వతి.

సంపుటము ౧౭ { గుంటూరు, దుందుభి సం॥ చైత్రమాసము. } సంచిక ౧

పత్నీస్మృతి.

గీ॥ అకట! దైవోపహతుఁడనై యంత్యమునకు । అలఘుదుఃఖాంబుధిం [illegible]
దీనిపారంబుముట్టింపఁ దెప్పకొయ్య । దొరకఁగాఁగలదో లేదొ తోఁప దకట, (

ఉ॥ దుర్మతి ప్రమ్మయుక్తగతి దుస్థితి సప్తమి వచ్చిదియ్యహా
క్రూరశకంబునై నను గుఁగామిని స్వర్గమలంకరించె, నా
పేర్మివిలుప్తమైనయది పృథ్వితలంబున, నా సుసౌఖ్యముల్,
ధర్మసతీ విహీనతనుధారణ మెంతసుఖప్రదంబగున్,

శా॥ సప్తాబ్దంబుల యీదుగల్గు సతిఁబే చాలై యతఃపూర్వమం
దాప్తాత్యంతమనోవ్యథుఁడనగు నా కర్ధాంగభంగంబునన్
ప్రాప్తంబయ్యెను, తత్పునర్గతను బెబ్బంగిన్ భరింతున్, మహా
సుప్తింజెందుటకన్న వేఱొకటి యిప్డేఁ గానరాదయ్యెడిన్

చ॥ నిరతముఁ జామ రోగములనేర్చియు సప్తశతాబ్దమంద సో
దరిసుతనంటఁగట్టుటకుఁ దద్దఁ బ్రియత్నము కా విరాగినై
తిరిగిననేను పెండియును ధీరహితుండననౌచు నిందుకా
ఇరువదితొమ్మిదేడులకు నీవ కరగ్రహణంబు చేసితిన్,

ఉ॥ పెండిలిచేసినాంటకనఁ జిత్రము రాతిథిత్వప్తిసల్ప, తృ
తుర్గిం డోకరుండు లేఁడు ఓతరు ల్పతిత్వప్తుల కాకపోవు ట
ట్లుండ గృహాగతాతిథుల సుస్వరటించుమ బోవనౌచు నా
పెండ్లిన దేవులాడఁదగుతిట్టిఘటిల్లె, విఁకేమిచేయుదున్,

మ॥ ఒకటో రెండ గణించిమేమకొన వర్యా! వత్సరం తొసముల్
విరలంబయ్యెను నాకు, గర్భమొదవన్ విచ్ఛిత్తి తేవట్టి దం
డోక సంతానము, యింతవల్లనకదా యూరూరికిందిర్గి క
ట్టుక [illegible] గర్తపురాషధాలయము దండన్ భార్యఁ గొల్పోయితిన్

సీ॥ సంతతికొఱకుగా యింతి చండాలంబు ♦ ద్రావకంబుల నెల్లఁ ద్రావవలెను,
సంతతికొఱకుగా నతి తఱియలువీడి ♦ యొరుల పంచల లోన నొదుగవలెను,
సంతతికొఱకుగా చండాళ్ళ స్వాతోడఁ దీర్ఘసంసేవకై తిరుగవలెను,
సంతతికొఱకుగా నఖిలకన శిలకెల్ల భక్తిఁ బ్రణాచారపడఁగవలెను,
సంతతిగుఱించి యేకాదశాచారవాసి యిల్లు నొళ్ళును గుల్లఁ గాంపవలెను,
సంతతిగుఱించి యింతగా శ్రాంతయయ్యుఁ జింతదీఱక యాకాంత యంతె యుండె, ౭

ఉ॥ అష్టమగర్భమే పడు టాదిగఁ దక్కటి యెల్లి కార్యముల్
నష్టము లౌట కొంపకొని నా సహధర్మిణిఁ దోడికొంచు నే
నిష్టదమంచు కర్తపుర మిల్లుగ నుండిన వాఁడఁ గాని యా
యష్టమగర్భమే చివర కంతము గూర్చెఁ దదంబుజాక్షికిన్, ౮

చ॥ బలుసుప్రసాదరావు పరిపూర్ణకృపన్ మముఁ జేరఁదీసి యీఁ
గలిగినమందు లిల్లకడి గర్భము వర్ధిలఁజేసెఁ గాని దు
ర్బలత క్రమాభివృద్ధనయి బాల జనించిన యష్టమాహమం
దిలను విడాచె, వ్రాఁతఫలమేరికి వారణఁజేయ శక్యమౌ, ౯

ఉ॥ కామినిఁ గోలుపోయి కనికందు నొకర్తను గొంచుఁ గ్రిమ్మఱన్
గీముననే యనుంచు విధి గీసె లలాటమునందు రేఖ, యిం
కేమన నేమియున్నయది, యీవిసువేని చిరాయురన్వితం
బై మనఁజేయుఁడా యి పతిఁ దక్కొటు! కర్మఫలం బిఁకేమనన్, ౧౦

చ॥ ఎనిమిదిమంది బిడ్డలను నేనును గంటిని, నొక్క బిడ్డనేన్
గనుచుచుఁ బెద్దఁజేసికొని ప్రీతుఁడనౌటకు నోఁచనంతటా
కనఘు యజాతశత్రువగు నంగనయుం బెడఁబాసినాఁడ, నా
కన కృతుఁడౌ నభాగ్యుఁ డిలయందున వేఱొకఁ డున్నవాఁడొకో, ౧౧

క॥ పెండిలుపడిపోవుటకే యందురు కొడుఁ బెట్టు మొదటి కలుషం గూతుల్,
కందరగోళముపడ కేచంద విమ్మెఁ బెండ్లియందు సౌఖ్యంబడుదుల్, ౧౨

ఉ॥ పెండ్లము బిడ్డ లెల్లరును బృద్ధ్యాక్కి బాసినవార, లక్కలున్
దెల్లును దల్లిదండ్రులును లేరు, సహోదరుఁ డొక్కఁడుండి యా
పెండ్లకుముందె చేటుపడి యిచ్చఁ జరించెడి, నాదు నిల్లువా
కిండ్లిటు నే నెట్లు మతి సుఖించుటెటో యిఁక మీఁద నక్కటా ౧౩

ఉ॥ కాయము పాడుచేయుటకుఁగా సమకూరినవాఁటఁజేసి యా
యాయుత కోటి గర్భముల కన్నిటి కొక్కొకనాటి దాఁక యా
పాయుల మందుమాఁకులను బాలగఁజల్లితి, నంత్యగర్భమం
దాయెఁ జలత్కృతంబు, లిటులౌనె గృహస్థితి యొచ్చటైననున్, [illegible]

తే॥ ఒడిసెలయూరాయి రూపం జేతినుండి జాఱిపోయినందులకే యింత బాగులవ్వుగా,
గాని లేకున్న బ్రాహ్మణంబైనధనము దారపుత్రాదులకుఁగాక యేరికింక, [illegible]

కం॥ ఇవతలమండిన చెంబును వరలఁ బెట్టినను సెలుంగ, వత్తైపరేనిన్
చివరముగఁ బెట్టుకొంటునను, భువి నీదేహంబు వెట్టు పోషింతువిఁకన్, [illegible]

చం॥ ఇరువదిరెండువత్సరము లేఁ బుడిబిడ్డఁడనౌటఁ దల్లికిన్
బెరుగుచుఁ బాలఁబెంచుకొనెఁ బెంచె సహోదరుఁ డేడువత్సరాల్, [illegible]
వితిగినఁ బేల నెద్దిగొను చేయుక యాపదునూడు నేండ్లు నా [illegible]
మగనిజ నేత్ర చేత నుపచారముకిందరహాన్ సుఖించితిన్, [illegible]

కం॥ ఏమమ్మ ప్రతిమాలిరయు చేయించెనుగాని బైటఁజేరినయపుడున్
నాయర్ధదేహి నాచేఁ జేయి చిరుటుంగ దొక్క చేతయు వేనిన్, [illegible]

కం॥ ఏకష్టమొంటఁగ బట్టిని కీకష్టము ప్రాప్తమయ్యె నీనాఁటికి, దు
ర్ధీకుండనైన నాదు పురాకృతకర్మంబు గుడువరాకటులుంటన్, [illegible]

కం॥ అన్నము సరేమిభాగ్యం, బన్నయు భగినీసుతుండొ యదియిది యనుచున్
మున్నెటులో కుర్రలో యిందును మన్నన్నిదినంబు, లద్ది మగనిమనుచున్, [illegible]

చం॥ ఉదరగతేను కాని మఱి గొప్పవిరాగము నాకు నాకు నా [illegible]
[illegible] సంస్కృతిని గోరక తాపసుఁడౌటె యుత్తమం,
బని యొదఁగూర్చవప్పుడు కులాంగనతోడ సుఖించుచుంటను
న్నాదిరయొదౌ యింత యర్థులకు నర్పణఁజేసి భుజించు టర్హమౌ, [illegible]

ఉ॥ ఇట్టు స్వతంత్రుఁడగుచు నెంతయు సుఖవృత్తి మనుట యొప్పుఁగాని [illegible]
విధవవోలె నొకరిచేతఁ బంచువం చింత, గతుకుట యును నొక్కబ్రతుకె తలఁప, [illegible]

క॥ సతిసుతులను సెడఁబాపిన మతిహీనుఁడనగుటఁజేసి మన్నింపక యా
[illegible] విధి మాసతిపతులను వెడఁగఁజేసె సత్యముగాఁగన్, [illegible]

ఉ॥ విడిపోయిన సతిపతులను గనుయున్నను తోడ మనల గలిపి [illegible]
[illegible] గృహమేనియు తిరిగిలుపుమ రజతగిరినివాసుఁడు కరుణన్, [illegible]

కృతివిమర్శము.

ఒంటిమిట్టరఘువీరశతకము—ఇది అయ్యలరాజు త్రిపురాంతకకవిప్రణీతము. దీనిని పరిశిష్టపీఠికాయుక్తముగ వర్తకులును నిరోగిపత్రికాసంపాదకులును నగు శ్రీమత్ పొన్నెకంటియకర్మగారు పురాతనతాళపత్రములనుండి యెత్తివ్రాయించి వేటూరి ప్రభాకరశాస్త్రిప్రభృతులచే సంస్కరింపించి బందరు వెంకటలక్ష్మీనారాయణరాయ గారి దివ్యసహాయమున నచ్చొత్తించి ప్రకటించియున్నారు. సనాతనధర్మపరిపాలన మునకుఁగాఁ బాటుపడుచుండు వారికి నిరోగిచరిత్రపరిశోధనమునకుఁగూడఁ గడంగి యిట్టి గ్రంథముల వెలువరించెడి శ్రీశర్మగారెంతయు శ్లాఘనీయులు. ఈశతకము భక్తిరస ప్రపూరితమై పద్యపాటవముతో నలరారెడు. కవిత్వమునందు వ్యాకరణవిరుద్ధప్రయోగ ములు కొన్ని కన్పట్టినను ఇదివరకుండు దాశరథిశతకమువలె భక్తప్రశంసనీయమై యున్నయది. దీనివెల ౦—౪—౦ ప్రభుత్వవిధానపు మార్పులనుబట్టి స్వల్పమూల్యములైన యుటువంటిపుస్తకముల నొక్కొక్కటిగాఁ గొనువారికిఁ దపాలఖర్చు మిక్కిలియగునుగావునఁ బదివంద్రెండుగాఁ దెప్పించుకొనుట మంచిది. అన్నియనవసరమగునెడ మూల్యమునకు వలయు పోష్టుచీట్లుపంపి తెప్పించుకొనుట సుకరము.

బ్రాహ్మధర్మప్రకాశిక—ఇయ్యది మతసాంఘికవిద్యావిషయకమగు మాసపత్రిక. ఏతత్సంపాదకులును ప్రకాశకులును రాజమహేంద్రవరపురనివాసులును బ్రాహ్మధర్మప్రచారకులును నగు పాలావజ్ఝుల లక్ష్మీనారాయణగారు. ఇది ప్రతిష్ఠానాణమ్ము ప్రాంతమునను వెలువడును. ఇందీశ్వరభక్తియు జ్ఞానముఁ గలుగఁదగినవిషయములు కనఁ బెండు. భూతదయమున్నగు ననేకసత్పథములు దీనఁ దఱచు చూపఁబడియుండు. ఆర్య మతస్థులును బ్రహ్మసమాజికులును బ్రాసెడి వర్ణసాంకర్యప్రశంసలిందుఁ గానఁబడవు మహమ్మదు మొదలగు మతస్థాపకుల చరిత్రము లిందుఁ బ్రకటీకృతమాణములు. ఇందు విశేష విగ్రహారాధన మీపత్రిక కంతయిష్టమున్నట్లుఁ గానుపించదు. అయినను దేవాదర ణము "బ్రతిమా స్వల్పబుద్ధీనా" మిత్యాదివాక్యములవలన జ్ఞానులకది నిషిద్ధమే. అయి నను ఇట్టి జ్ఞానులకు నుపదేశింపదగుననుకొను లోకసంగ్రహబుద్ధియైన యటుతెల్పుతను విగ్రహారాధన యగు టుచితము. లోకమున జ్ఞానులసంఖ్యకన్న స్వల్పబుద్ధుల సంఖ్యయే మిన్న. శ్లో॥ యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరోజనః, సయత్ప్రమాణంకురుతే లోకస్తదను వర్తతే॥ అను గీతాచార్యునుపారము జనులు జ్ఞానశూన్యులయ్యు జ్ఞానులననుకరించి యాచారము ననుసరింతురు. కావున జ్ఞానులును సర్వకర్మములు జరుపవలెను. ఈనూతనపత్రికను

దేవాలయాల యాత్రలో చదువరుల కాత్మపరితృప్తిని గలుగఁజేయునదియని మాయభిప్రాయము. మహాత్ముని చరిత్ర మధురంబైయున్న యది. దీనిచందా మూడురూపాయలు.

—: త్రిలింగ :—

ఇది ప్రతి శనివారము ప్రకటింపఁ బడియెడి యొక పత్రిక. కొన్ని యేండ్ల క్రిందట కొంతకాలము ప్రచురింపఁబడియాఁగి పోయి మరలఁ గొలఁది కాలమునుండి ప్రచురింపఁ బడుచున్న యది. ప్రస్తుతము దీనిఁ దప్పుచున్న వారు చెన్నపట్టణ వాస్తవ్యులగు వారిళ్ళ వెంకటేశ్వర శాస్త్రి గారు. వీరు బహుకాలమునుండి యనేక సంస్కృతాంధ్ర గ్రంథములఁ బ్రకటించుచు నాంధ్రదేశమంతటికి మహోపకారమొనరించుచున్న మహోదారులు. ఈ పత్రిక సాంఘిక రాజకీయాది బహువిషయములు కడుఁ బ్రౌఢముగాఁ జర్చించుచుఁ బాఠకులకుఁ బరమాహ్లాదజనకంబై కన్పట్టుచున్నది. దీనిచందా నాలుగు రూపాయలు. ఇందుమత విషయికములు గూడఁ గొన్ని చర్చింపఁబడుచుండును. మాఘ బహుళ చతుర్దశి శనివారపుఁ బత్రికలో మతస్థాపక ధర్మరక్షణమను శీర్షికతో నుండిన సూక్ష్మవ్యాసము కొందఱకు మనస్తాపకమై యున్న యది. అద్దానిని గూర్చి రాఁబోవు సంచికలోఁ గొంత ముచ్చటింపందలచుచుఁ బ్రకృతమందలి కొన్ని పంక్తు లిందు నుదాహరింతుము

,,ప్రకృతము మన మతధర్మము విచారించువారి పద్ధతు లెట్లున్నవి? అని యొక ప్రశ్నయు తలంచుకొనిన గుండెలు బ్రద్దలగును. క్రొత్తవిగా మన్నను గొన్నింటి నిట నుదాహరించెద.

మాటలు వచ్చినో, రచ్చుచుండఁగనో ఉపనయనముచేసి బంధువు లాతని జక్కఁగాఁ బోషించుటయు, మఠములో నాతని నుంచి తనకుఁ బ్రియబంధువై సన్న్యసించి తమ కుటుంబములకు సకల విధముల సంతోషము నిచ్చుచున్న శ్రీవారి వారసు లుంచుచుండుటయు, అన్ని పనులకుఁ దామే ప్రధానకొనుచు స్వాముల వారిని నాశ్రయించినను లెద్దఁ జేయుచుండుటయు, ఎన్ని యేండ్లకు వారు సిద్ధి పొందకయో, క్రొత్తవారికి నా యోగము చేరకుండుటకో యుండుటల గాంచియుఁ గోర్చిన లాభము లేదని రాజమంత్రములఁ బ్రయోగించుటయు, వారికి కాలదుర్గణము ప్రాప్తింప వదను గలుగఁగా వంశస్థు ముందే సేకరించి యుంచిన యీ బాలుని ముందిడి వారిచే సన్న్యసమిప్పించుటయు, నది మొదలుకొని తామే యా పీఠాధికారకృత్యముల సాగించుటయు, బాలస్వాముల ప్రత్యయమును సేకరించు చుండుటయు; కుడి ము మొదలు దేవతార్చనము వఱకు

ద్రవ్యార్జనకై నేర్పుటయు, క్రమక్రమముగా భూములుకొనుట, వ్యవసాయములు చేయించుట, కల్లుపాకలలోఁ బెట్టుబడి కాధారమగుట, అప్పులిచ్చుట మొదలగు సత్కార్యముల నొనరించుటయు స్వామికి వయస్సు వచ్చునంతవఱకు వారికి విద్యాభ్యాసమునకు బదులు కళలు నేర్పించుటయు, నందఱి యెదుట సకలశాస్త్రవేత్తలని పొగడుచుండుటయు, ఏనెలకానెలగా సంపాదించిన ద్రవ్యము నిండ్లకేఁ జేర్చుటయు నీ మొదలగు సదాచారములు సాగుచున్నవనుటలో నొక్కమాటయైనను గొత్తది లేదని ఘాటికి ముమ్మాటికి నిరాఘాటముగాఁ జెప్పఁగలను."

నా త్మీ.

గ్రంథభాండాగారములు.

అధ్యక్షోపన్యాసము

సోదరులారా!

అధ్యక్షపదవి కర్హులగువారెందఱో యుండ మీరు నాకీ గౌరవమొసగినందులకు నేను మిగుల కృతజ్ఞుఁడను. కన్నె కలసివచ్చుటకుఁగాను చిన్నదాఁటు వివాహములలోఁ బెద్దపిల్ల గర్భాధానమును జరిగించుట యచ్చటచ్చట నున్నది. పిల్లవాని యుపనయనములో ముసలివితంతువు లక్షవత్తులనోము జరిగించుకొనుట యచ్చటచ్చట నున్నది. కాని గ్రామదేవత జాతరలో గ్రంథాలయోత్సవము జరిగించుటమాత్రము నెచ్చట నిదివఱకుఁ జూచియుండలేదు. ఇట్టి విచిత్రసంఘటనమునకు మీ గ్రామాధికారులే ముఖ్యపురుషులు. ఈ నూతన మర్యాదకు నేనే మొదటి బలిపశువగుటచే ధన్యుఁడను. పిడుగునకు బియ్యమున కొక్కటే మంత్రమను సామెత యొకటి యున్నది. గ్రామదేవత జాతరకు గ్రంథాగారోత్సవమున కొక్కటే తంత్రమని మీరు క్రొత్తసామెత కల్పించి ప్రపంచమున కిచ్చిన విచిత్రస్వభావులు. సోదరులారా! పదునొకండు గంటల మొదలు రెండు గంటలవఱకు వాయుదేవుని యనుగ్రహముచే మీరు నన్నెండలో నూరేగించుటచేత నాకిప్పుడు డొడలు సలసలలాడుచున్నది. పదునాలుగు దప్పులనడుమ రెండు గంటలుండుటచేత దల పేలిపోవుచున్నది. అటికణపుబరువు లిప్పటి కొడలు జలదరింప జేయుచున్నవి. వేపమండలశివశక్తి కేకలు గుగ్గిలపు ధూపములు తలచుకొనగా గుండెలు దడదడలాడుచున్నవి. నేను విశేషముగా మాటలాడజాలను. మాటలాడకుండ నుండవలయు ననియే యెంచితిని గాని యట్లూరకుండుట యనుచితమని యోచించి నాల్గుమాటలు మాత్రమే చెప్పెదను. 'సోదరులారా! మీ గ్రంథాలయమును, సరస్వతీ సన్నిధానమున బద్ధమగు మీ గ్రంథాలయమును, విద్యావిషయక ప్రయోజనములందే వినియోగింపవలయును. గాని-("తరువాతసంగతి తెలిసినది లెండు. అట్లే స్పష్టపఱచుట యెందులకు? ఆంధ్రపత్రికలో నీసంగతికూడ యెక్కవలయునా యేమి!" యని కరణముగారు కేకవైచిరి.) ఆంధ్రదేశమున నెందరో సత్కవులున్నారు. కవిత్వమునకు దారిద్ర్యమునకు వివాహసంబంధమని మీరెఱుఁగకపోరు. ఋణములపాలైనను-సంసారయాత్ర జరుగుట నాకంత

దుర్లభముగా నున్న సుశ్రీ కీర్తి లేని యుత్సాహమును గలుగజేసికొని గ్రంథములను రచియించి సరస్వతీ సేవ చేయుచున్న కవు లెంత యవమానితులో! రాజపోషణము నున్న కవుల సంఖ్య తక్కువ. మిగిలిన కవులనందఱను ప్రజలే యాదరింపవలసియున్నది. కాగితపు గంపు పెద్దించిన యీదినములలోఁ గవులు పడు శ్రమ యింతంత గాదు? ఎవరినో యాశ్రయించియో-ఋణము తెచ్చియో-వేయి ప్రతు లచ్చు వేయించుకొన్న కవి యాంధ్రదేశములో నున్న వేయి గ్రంథాగారములకుఁ దల యొక్క ప్రతి యుచితముగా నిచ్చునెడల యాతఁడేమి తినునో యోజించుకొనుడు. మీ గ్రంథాగారమున కొక్క పుస్తకముగా మీరు సంపాదించిన యెడల మీయూర నెవ్వరికిఁగూడ నా పుస్తక మక్కఱ లేదుగదా. అందువలన నా గ్రంథము రచించినవాని కెంతనష్టమో విచారింపుడు. కవి యొద్దనుండి యాతని గ్రంథమును మూల్య మీయకుండ మీరు తీసికొనవలదు అట్టి విశ్వాసము నొనర్చుకొనవలయును. ప్రతి గ్రంథాలయము తన పుస్తక మొక్కటి వెలకు తీసికొనును గదా యను ధైర్యము కవికుండును. అందువలనఁ గవికి కొంత లబ్ధియు నుండును. ఈరీతిగా గవులకు సాయపడవలయును. (మాకు లేక యింటింటికి బట్టలు కట్టుకొని మేము మేద్చుచుండగాఁ గవులకు మే మెట్లు సాయపడఁగలమని సభలో నొక్కఁడనెను) అట్లైన గ్రంథాగారమెందులకు? ఇంతకష్ట మొనర్చి యీపనిఁ జేయుట యెందులకు? గ్రంథాగారమును దీసివైచికొనవచ్చును. అదిగాక యిది యింత కాలము నడపినందులకు మీరు పొందిన లాభ మేమి? మీ కితరులకుఁ జేయవలసినవిధి యెంతవఱకు నిర్వహించినారు? మీలో నెవ్వరో కాని పుస్తకములు తీసికొని చదివినట్లే యాగపడదు. పదిపండ్రెండు వేల జనమున్న యీగ్రామమునందు దేశభాషలో నున్న గ్రంథములు గదా! నాలుగువందల జనులైనఁ జదివిరా? తుదకు నూర్గురైనఁ జదివిరా? మీ పుస్తకపు జాబితాలలో మూడు నాల్గు సంతకములకంటె నెక్కువ యగుపడవే? మీకు రాగింప వచ్చుటనిన్ని పుస్తకములీ కొట్టులో నేలమూసిపెట్టి యుంపవలయును? చదువుకొను వారి కెవ్వరికైన నిచ్చినయెడల బాగుగా నుండదా? ఇద్దఱు ముగ్గురు కలసి యొక్కొక్క గ్రంథమును సవిమర్శముగఁ జదివి యొక కవికి రెండవ కవి కెట్టిభేదము ఏకాభిప్రాయున్నదో యుపన్యాసముల మూలముగఁగాని మీ సోదరులకుఁ దెల్ప నక్కఱ లేదా? గ్రంథాలయికుల కది యాచరణీయమైన విధి గాదా? మీ రట్లొనర్చుచున్నారా? మొదటనే చదువకుండ నేమి చేయఁగలరు? అయ్యయ్యో! మీ గ్రంథాలయము కావ్యదర్శియగు కరణముగారి యజ్ఞవగడ రచియించిన ప్రభావతీ ప్రద్యుమ్నమని చెప్పి విచారసాగరముగాఁ గొని వగపొందించినాఁడు. నిజముగ నది విచారసాగరమగు మాటయే కాదా? ఇట్టి పాపిష్ఠుండెవఁడోఁ బ్రకాశించుచున్న మిమ్ము పారివంశకర్తయగు నెట్టి వేగడమున పెట్టినాఁ? ఈ క్రొత్త వంశకర్తయగు వాచన సోమన్న మనసెట్టిదో మీ రేవ్యాసమునందైనను తెలిపిరా యని నేనె మొగము పెట్టుకొని యడుగను?

పాఠకులారా! నే నిట్లనవలసి వచ్చినందులకు మిగుల విచారించుచున్నాను. ఇప్పుడైన శ్రద్ధవహించి దీక్షవహించి గ్రంథములన్నియు విమర్శనబుద్ధితో చదువుడు,

చదివి, యూరపుఖండపు యొక్క గ్రంథములోనుండు గుణములను లోపములను వర్జించుకొనుచు చర్చించిన మీయభిప్రాయముల నొక పుస్తకమున జేర్పుడు. మీగ్రామమునకు దయచేయు పండితులకా యభిప్రాయముల నగపఱచి సహాయకములగు సవరణలను జేసికొనుడు. భావివిమర్శకసంఘము మీగ్రంథాలయ గదులనుండి బయలువెడల వలసినదే. భవిష్యత్సారస్వతాభివృద్ధి నాటకములో మీగ్రంథాలయము లెంత ప్రధాన పాత్రమునో మీరు గ్రహింపలేకుండ నున్నారు. వానిపై నెంతపవిత్రమైన పూచీపడియున్నదో వాని నెట్లు నిర్వహించుకొనవలయునో మీరు తెలియకుండనున్నారు. గ్రంథములను చిమ్మెటలపాలు చెదలపాలు చేయకుడు. ఇప్పుడైన గదినలుమూలలనుండి గబ్బిలముల నెగురగొట్టుడు. కాంతిలేనచ్చట కాపురముంపకుడు. (అదిగో తిరిగి ఆ దేమాట! కొంత తిక్కమనుష్యుడు లాగునన్నాడని కరణము నిస్సంశయముగ విసుగుకొనెను.) ఇదిగాక మీగ్రామములోని జనబాహుళ్యమునకు గ్రంథాభిమానము మీరు గలుగజేయవలసి యున్నది. అది పురాణపఠనమువలనగాని లభింపదు. ప్రతిసాయంకాలమునందును భోజనానంతరమున బదునొకండు గంటలవఱకిక్కడ మీలోనెవ్వరైన నేదోపురాణమును చదువవలయును. మఱియొకడు దానికర్థము చెప్పవలయును. జనులందఱు వినుటకు సంతోషమున వత్తురు. పరమపూతమైన పురాణపఠనాచార మిప్పుడు పోయినందులకు మన మెంతైన విచారింపవలసి యున్నది. అట్టి సదాచారమును దిరుగ గ్రంథాలయములే స్థాపించి పుణ్యము కట్టుకొనవలసి యున్నది. పురాణపఠనావశ్యకతనుగూర్చి నేనిప్పుడు చెప్పుటకవకాశము లేదు. మఱియొక సంగతి. మీ గ్రంథాలయపు గోడలపై గ్రంథకర్తల విగ్రహములను దొఱకినంత మట్టునకు సంపాదించి కట్టవలయును. పూర్వమహాకవుల జయంతులు కీర్తించకయు లేకుండ జరుపవలయును. వార్షికోత్సవములు సుఖముగా- విందులతో- నాటకములతో- ఫలహారములతో- మేజువాణులతోఁ గాలక్షేపమును జేసికొనవట్టి వేడుకదినములని యెన్నడును భావింపవలదు. కిందటి సంవత్సరముకంటె నీ సంవత్సరము సారస్వతమార్గమునందు మనమేమి యభివృద్ధి పొందితిమో విమర్శన పథమున మునుపటికంటె యిప్పుడెన్ని యడుగులు ముందునకుఁ బోయితిమో- యొకరినొకరు కనుగొని- వితర్కించుకొని- స్థిరపఱచుకొనవలసిన కఠినపరీక్షాదినములు గాని కమ్మనిఫలాహారదినములు గాని స్వాదు కడవలకొలఁది త్రావు దినములుగావు. ప్రధానమైన దేదో పరిత్యజించి అప్రధాన కృత్యమున కధిక ప్రాముఖ్య మిచ్చుచున్నారు. అది తప్పు. మఱియొక పొరపాటు. కిందటి సంవత్సరముకంటె నీసంవత్సర మిట్టి యభివృద్ధి గనబఱచుట కవకాశము లేదని మీకు తోచిన యెడల వార్షికోత్సవము మానుడు. ప్రత్యవాయ మేమియునులేదు. తప్పకుండ జరిగింపవలసినదనుట కిదియేమి తద్దినమా! ఇదిగాక యుద్యోగు లెన్నడును సేవకావములతో నూరేగింపకుఁడు. తీఱవచ్చితిని. గాన వెనుకకు బోలేక- మీనుండిఁబోవుటకిష్టపడలేక- మీతోఁ జెప్పినను మీరు వినరని యెఱిఁగి యుండుటచేత. నేను కాంతుఁడనై వాయియూసికొంటిని. ఇంతయల్లరి మఱియొకడు సహించియుండడు. ఇకముందుఁ జెప్పవలసిన దింతకన్న లేదు. ఇక విరమించెదను.

వేదాధికారము లేకున్నను నుత్తమభక్తిగలిగి పెద్దలసేవఁ జేసి యుత్తమమగు జ్ఞానమును సంపాదించుకొని కామక్రోధాదులఁ జంపుకొని పరక్షేమరతుఁడై యుండు శూద్రుఁడీలోకమునఁ బెద్దలచే శ్లాఘనీయుఁడై యుత్తమగతిని బొందుటలో సందియము లేదు. ద్వాపరయుగమందుఁ బుట్టిన విదురుఁడింతవఱకు నెంత శ్లాఘనీయుఁడుగా నున్నాఁడో చూడుఁడు. ఆయనకు వేదాధ్యయనాధికారము లేనిమాత్రమున నపయశస్సు గలిగెనా? ఆయనతో సమానులు బ్రాహ్మణులు గూడఁ గారని మన వారలు చెప్పుట లేదా? ఆయన యుండుకాలములో నుండు బ్రాహ్మణులుగాని తరువాతవారుగాని యాయనవలె శ్లాఘనీయులగుచున్నారా? లేదన్న సంగతి యెల్లరకుఁ దెలిసినదే కదా? ఇటులనే కిరాతకుఁడగు ధర్మవ్యాధుఁడుగూడ జ్ఞానసంపన్నుఁడని యనుకొనుచున్నాము. వేదాధ్యయనాదులు లేనందున శ్రేయస్సును బొందుటలో నేమియు లోపముగలుగలేదు అటులనే మన శూద్రసోదరు లస్వధర్మపరులుగాక యితరద్వేషమును నసూయను మానుకొని వారిధర్మములఁ జక్కఁగా ననుష్ఠించినయెడల శ్లాఘనీయులై యిహపర శ్రేయస్సులను బొందుటలో సందియము లేదు. ఇంకొకదృష్టాంతము. బ్రాహ్మణులలోనను నితరులలోనను జ్యేష్ఠుఁడగువానిచేఁ జేయఁబడినధర్మమును గలసియుండు తమ్ములుగూడ ననుభవింతురని మన మొప్పుకొందుము. అవిభక్తులై యుండు నన్నదమ్ములలోఁ బితృమాతృయజ్ఞములు చేయుటయందు జ్యేష్ఠుఁ డధికారి. ఇతరులతని ననుసరించుకొని యుండఁదగునుగాని స్వతంత్రముగాఁ జేయుటకును లేక జ్యేష్ఠు నూరకయుంచి తమరెవరైన నిష్టప్రకారము చేయుటకును నర్హులు కారని శాస్త్రము చెప్పుచున్నది. లోకమునఁ గూడ నటులనే జరుగుచున్నది. కానియంతమాత్రముచేత జ్యేష్ఠునికన్నఁ దమ్ములకు న్యూనత సిద్ధించునా? ఇహపరశ్రేయస్సులకు బాధకలదా? పెద్దవాఁడు చేయుకర్మము మేమే చేయవలయునని కాని మేముకూడఁ జేయవలయునని కాని కొట్లాటగలదా? అటులఁ గొట్లాడినవారిని మంచివారినిగా ధర్మజ్ఞులు చెప్పుదురా? ఇటు

ధర్మము, కావున శాస్త్రప్రమాణములఁ జూపుచు వ్రాయవలసియున్నది.

నిజముగా విచారించిన వేదాధ్యయనాది బ్రాహ్మణధర్మములు చాలఁ గష్టమైనవి. మహాశ్రద్ధతోఁ బ్రయత్నముగాక దంభాహంకారాదులమాని జాగరూకుఁడై చేయవలయును. మనలోఁ బలుమంది బ్రాహ్మణులై పుట్టి పరధర్మముల నాశ్రయించి వేదచోదితకర్మానుష్ఠానము మానుకొని స్వేచ్ఛాసంచారులై తిరుగుచున్నారు. శౌచాదులు దూరమైపోయినవి. బ్రాహ్మణనామమాత్రధారులై కొందఱును బ్రాహ్మణుఁడని యుచ్చరించుటకుఁగూడ వీలులేకుండఁ గొందఱును నున్నవారు. చేయవలసినధర్మములఁ జేయక చెడిపోవుచున్న బ్రాహ్మణులఁ జూచుచుఁ దమధర్మములలోఁ దాముండి శ్రేయస్సునుబొందఁగల సచ్ఛూద్రులెన్నడును లేని వేదశాస్త్రములయందు భ్రాంతిగలిగి యందులకుఁగాను విరోధములఁబెంచి సంఘమును గలుషితముచేయుట మంచిదిగాదు. వేదాధ్యయనాదులు లేనందువలన సచ్ఛూద్రులు తక్కువగానేరరు. వారిప్రతిష్ఠకును గౌరవమునకును భంగములేదు. ఏజాతిలోనైనను దమధర్మము నాచరించుకొనువారు గౌరవపాత్రులగుదురు. వారు సమస్తశ్రేయస్సులను బొందుదురు. కావున సచ్ఛూద్రులితరద్వేషముమాని స్వధర్మపరులగుదురుగాక. అయితే మనకు వర్ణధర్మభేదములుండిన దేశాభివృద్ధి గలుగదనియుఁ బరస్పరాసూయచే దేశమునకు నష్టముగలిగి దేశాంతరీయులు ప్రబలులై మనల బాధింతురనియుఁ గొందఱందురేమో! అది యూపాలరమణీయము. మనలో వర్ణధర్మభేదము లున్నను బరస్పరాసూయ గూడదు. వర్ణధర్మములు పరలోకసుఖమునకై యేర్పడినవి. పరలోకసుఖముగూడ మనము కోరఁదగియున్నది. ఈ స్థూలశరీరము వదలినతరువాత మన మనుభవించవలసిన కాల మధికముగాఁ గలదు. మనవర్ణధర్మములను దప్పక మన మాచరించినయెడల నాకాలములో మహాసుఖమును బొందుదుము. లేనియెడల నప్పుడపరిమితమైన దుఃఖ మనుభవింపవలసియుండును గాన మనధర్మములను మనము మానఁగూడదు. మనలో మనకు వర్ణధర్మభేదము లున్నను దేశాభివృద్ధికి బాధలేదు, మనవర్ణధర్మములలో

మానముండి దేశముకొఱకుఁ బాటుపడఁగూడదా? మనవర్ణధర్మముల నేలమానవలయును?

వర్ణధర్మభేదములుండిన నసూయ చావదుగదా యనుట మంచి దిగాదు. పరమార్థముకై యేర్పడిన వర్ణధర్మభేదము లిప్పుడు మనయసూయకుఁ గారణము లెట్లగును? యెవరిధర్మప్రకారము వారుండి మైత్రినిసంపాదించి పరస్పరక్షేమ మేలకోరఁగూడదు? అసూయ యేల పెట్టుకొనవలెను? అయితే నీధర్మభేదములచేతఁగదా బ్రాహ్మణుల నితరులు ముట్టఁగూడదనియుఁ బంచమజాతిజనము దగ్గఱకు రాఁగూడదనియు వారిని దూరముగానుంచవలెననియు గ్రామములలో నుండఁగూడదనియు మననీరు ముట్టఁగూడదనియు వారిని కేవల మగౌరవించుట? ఇఁక వారికి మనయందెటుల విశ్వాసముగలుగును? వర్ణధర్మము లను పేరుతోఁ గేవల మసూయగదా మనవారు చూపుచున్నారు? ఇంతయసూయాభావమునకు వర్ణభేదమేకదా కారణము. అదిలేకుండిన నసూయచచ్చి మనము దేశమునకై పాటుపడి యభివృద్ధికివత్తుము కదా యనిన నిది యంతయు భ్రాంతి. బ్రాహ్మణు లితరులను ముట్టని మాత్రమున నితరులయం దసూయగలవారనుటకు వీలులేదు. మనపూర్వికుల యభిప్రాయ మదికాను. సర్వజ్ఞుఁడగు దేవుఁడు మనకందఱికిఁ బితృస్థానీయుఁడై మనబాగుగోరుచు బ్రాహ్మణు లితరజాతుల ముట్టఁగూడదనియు నితరజాతులలోఁగూడఁ బైజాతివాఁడు క్రిందిజాతివారి శరీరసంబంధ సపంక్తిభోజనాదులు చేయఁగూడదనియు నేయేజాతివా రాయాజాతిలో శరీరస్పర్శన సపంక్తిభోజనాదులు చేయవచ్చుననియు నాజ్ఞయిచ్చియున్నాఁడు గాన నాయాజ్ఞ పరిపాలనచేయనియెడల దేవు నియాజ్ఞను ధిక్కరించినవారమై పరమార్థమును జెడఁగొట్టుకొనవలసివచ్చుననునభిప్రాయమున నితరుల స్పర్శయు సపంక్తిభోజనాదులును మానికొనియున్నారు. కాని యితరజాతులయం దసూయాభావముగల వారు కారు. వారి కేజాతియందును నసూయాభావము లేదు. బాహ్యమందు భేదబుద్ధిగలవారైనను నందఱిక్షేమమును గోరుచు నందఱకుఁ దగిన ధర్మోపదేశము చేయుచు నంతరంగమున నైకమత్యము

గలవారై యుండిరి.

మన కెప్పటికైనను నాంతరంగికైకమత్యము మంచిది, కాని బాహ్యైకమత్య మంత గొప్పది కాదు. బాహ్యమున నొకఁడు వారితోఁ గలసి భోజనస్పర్శాదులు చేయుచు నంతరంగములో ద్వేషము గలవాఁడై యపకారము చేయఁగలఁడు. బాహ్యభేదములేని మాత్రమున నంతరంగ ద్వేషము పోనేరదు. సంబంధబాంధవ్యములు గలిగి యుండిన యొకొక్క జాతివారు తమ బంధువులయందే ద్వేషభావము చూపుచు ననేకముగా నపకారములు చేయుటకుఁ బాలగుచున్నారను సంగతి యనుభవసిద్ధమే కదా! అటులనే యన్ని జాతులవారుఁ గలసి భోజన మజ్జనాదులు చేసినను నంతశ్శుద్ధత లేనియెడల ద్వేషము నశింపదు. దురాలోచన చేయుచునే యుండును. కావున నాంతరంగిక శుద్ధిగలవాఁడై ప్రజల క్షేమముఁ గోరుచు బాహ్యభేదముగలవాఁడైన యున్నను నైకమత్యమునకు బాధలేదు. మనకు స్పర్శ సపంక్తిభోజనాది నిషేధములు పరమార్థసంపాదనకుఁగా నేర్పడినవని చెప్పియున్నారు. మనము పరమార్థమును వదలఁగూడదు. అదే ప్రధానమైనది. లోకమందు దుర్భిక్షాదిశాంతి కొరకు స్వరాజ్యమును గోరుకొనుచు నీస్వరాజ్య హేతువువలనఁ బరమార్థదుర్భిక్షము సంపాదించుకొనవచ్చునా? స్వరాజ్యసుఖముకన్నను బరమార్థసుఖ మత్యుత్తమమయినది. దానిని మనము నశింపఁజేసికొనఁగూడదు. పరమార్థమును రక్షించుకొనుచు నైహిక సుఖహేతువగు స్వరాజ్యమును సంపాదించుకొనవలయును. ఈస్వరాజ్యము విషయమై మనమందఱమును మానసైకమత్యము గలవారము గావలయును. ప్రజలందఱు దుర్భిక్షపీడితులుగాక యన్నవస్త్రములకు బాధపడక సుఖముగానుందురుగాక యని కోరుచు దానికిఁ దగిన సాధనములను సాధింపవలయును. మనము మన ప్రాచీన శాస్త్రోక్తధర్మముల మానుకొనుటవలన నుపయోగము లేదు. మన మొకరి నొకరు స్పృశింపక పోయినను నొకరితో నొకరు గలసి భుజింపక పోయినను దేశాంతరీయులకు లొంగకుండ స్వాతంత్ర్యము సంపాదించుకొనుటకు బాధలేదు.

పంచమజాతివారు బ్రాహ్మణాదిజాతివారివద్దకుఁ రాఁగూడదనియు వారినీరు ముట్టఁగూడదనియు గ్రామమునకు వెలుపల నిండ్లుకట్టుకొనవలయుననియు శాస్త్రప్రమాణముగా దేవుఁడాజ్ఞ యిచ్చియున్నాఁడుగాని మఱియెవ్వరుఁ బక్షపాతముచేతను నంతరంగద్వేషముచేతను నిటులఁ జేయలేదు. దేవున కటువంటి యభిప్రాయ ముండునా? అందఱియందును సమానబుద్ధి లేదా? కొందఱిని హీనస్థితిలో నేలయుంచ నిచ్ఛయించెననిన వినుఁడు. దేవుఁడు సమానప్రేమ గలవాఁడే. పంచములయందు ద్వేషములేదు బ్రాహ్మణులయందుఁ బ్రేమయులేదు. కాని దేవుఁడు స్వతంత్రముగాఁ దన కోరికచే నుత్తములఁగాఁ గాని యధములఁగాఁ గాని చేయఁడు. అటులఁ జేయునేడల నాయనకుఁ గామక్రోధాదులు గలవని చెప్పవలసివచ్చును గాన మనము చేసిన జన్మాంతరీయపుణ్యపాపములఁబట్టి మనకు నుత్తమాధమత్వములను గలుగఁజేయునని యొప్పక తప్పదు. ఈరీతిగానే బ్రహ్మసూత్రభాష్యాదులయందు వ్రాసియున్నారు. కనుకనే భూలోకమున ౮౪ లక్షల విధములగు జీవరాసులను భగవంతుఁడు సృజించినటుల శాస్త్రములు చెప్పుచున్నవి. ఇన్ని లక్షలవిధముల యాయాజీవుల యొక్క జన్మాంతరీయ పుణ్యపాపకర్మముల తారతమ్యమునుబట్టి సృష్టించినాఁడు కాని వేఱు కాదు. అందువలన మనము బ్రాహ్మణాదిజాతులుగాఁ బుట్టుటకు మనము జన్మాంతరమందుఁ జేసికొన్న కర్మమే కారణము. బ్రాహ్మణుఁడై పుట్టుటకుఁ దగిన జన్మాంతరీయ కర్మముగలవారిని బ్రాహ్మణులఁగాను క్షత్రియులుగాఁ బుట్టఁదగిన కర్మముగలవారి క్షత్రియులఁగను నీరీతిగాఁ బంచమజాతివఱకు వారివారి కర్మానుగుణముగా జన్మముల నిచ్చియున్నాఁడుగాన నాయన పక్షపాతిగాఁడు. ద్వేషముగలవాఁడుకాఁడు మన కర్మమునకుఁదగినట్లు మనల సృజించి ధర్మముల నుపదేశించి బ్రాహ్మణులిటులుండవలెను, క్షత్రియు లిటులుండవలెను, వైశ్యు లిటులుండవలెను, శూద్రు లిటులుండవలెను, పంచము లిటులుండవలయు, నని చెప్పియున్నాఁడుగాన నాయనయాజ్ఞకు మించకుండ మన మతాచారధర్మముల ప్రకారము మనము నడచుకొనఁదగినది కాని పరస్పరద్వేషభావము

మంచిదికాదు.

మనుష్యులఁ దక్కువగాఁ జేసినారని తక్కువజాతివా రెక్కువజాతివారిని నిందించఁగూడదు. తమతమ తక్కువతనమునకుఁ దమకర్మమే కారణముగాని ద్వేషముతో నితరులచే నేర్పఱుపఁబడినది కాదు. ఏజాతివారైననుఁ దమధర్మములలోనుండి పరమార్థమును బొందఁగలరు. ఇందుకు దృష్టాంతముగా దక్షిణదేశమునందు నందుఁడను పంచముఁడు దైవభక్తిగలిగి స్వధర్మరతుఁడై చిదంబరక్షేత్రమందు ముక్తిని బొందినటుల నుత్తములగు బ్రాహ్మణులు శ్లాఘాపూర్వకముగాఁ జెప్పుకొనుచున్నారు చూడుఁడు. బ్రాహ్మణులకు దూరముగానున్నను బంచములకుఁ దమధర్మము దప్పనియెడలఁ బరమార్థభంగము లేశమైనను లేదు. తమ ధర్మము తప్పినయెడలఁ బరమార్థమునకు భంగము గలుగునని ప్రమాణము చూపించుచున్నాను. మఱియు, దేవునికి మనుష్యులుమాత్రమే బిడ్డలు గారు. పశుపక్షిమృగాదులుగూడ బిడ్డలలోఁ జేరినవే. మనుష్యులము మనము వాని నెటులఁజూచుచున్నాము? వానివిషయములో మనము పక్షపాతులమా? విచారించుఁడు. మనపండితంమన్యులవాదమును బట్టిచూడ మనుష్యమాత్రులందఱుఁ బశుపక్షిమృగాదులవిషయములో అసమానమైన పక్షపాతముగలవారనియుఁ గేవలము స్వార్థపరులనియు నొప్పవలసివచ్చును. ఏమనిన, కొంద ఱతివాదు లిటులందురు.

మనుష్యులందఱుఁ జక్కఁగా మాటలు నేర్చి తమబిడ్డలకుఁ జెప్పుకొని పశుపక్షిమృగాదులకుఁ జెప్పకున్నారు కదా! ఇది పెద్దపక్షపాతమే. వానికిని మాటలు నేర్పి మనుష్యులతోపాటు చూచినయెడల నవిగూడఁ దెలివిగలిగి బాగుపడెడివి కావా? అయితే వానికి మాటలు చెప్పినను రావు, అవి పశువులు, వానికర్మ మంతేయనిన నిది నిష్పక్షపాతుల లక్షణము కాదు. వానికి మాటలు చెప్పుటకుఁ బ్రయత్నించినవారెవ్వరు? కొంతకాలమునుంచి మనుష్యులు స్వార్థపరులై వానికి మాటలు రానీయక తమచే నేర్చుకొనుచుండిరి. కొన్ని చిలుకలకు గోరంకులకు మాటలు చెప్పితే వచ్చుటలేదా? కోతులు మొదలగు కొన్ని మృగములును

—* స్వవిషయము *—

ఆ॥ పుత్ర పుత్రికా కళత్ర విహీనత నొక్కనేన నిలిచియున్నవాఁడ,
ఈత్రిమాసములను బత్రికాపుత్రిక కన్న మమరకుంట కవిత కతము ౧

కం॥ జననీమరణంబునకై జనియించినయట్టిపుత్రి చనె నెలపదిరోజుల్
దినములకే పరలోకము, మనుటెంతటికష్ట మరయ మాతృవిహీనుల్॥ ౨

చం॥ వివిధవిధంబులన్ సుఖము వెట్టు పడంతిని గోలుపోయి మ
త్ప్రభవముసందుఁ బత్రికతమ ప్పెట్టెడు బోనము తండిపెట్టు బం
ధువులయినం గనంబడక దుఃఖపయోధి మునింగియున్న నా
కవకవగాఁగఁ దోఁచెడిని వక్కట! పత్రిక పోషకఁజూచుటల్॥ 3

కం॥ కదయవాఁడేమలదాఁకను నెదొవిధమునఁ దొడుగువోలె నీడ్చితిఁ గానీ
మదిఁ దోఁప నింకమీఁదట నెదియో తెరు, వెంతకష్ట మేతెంచెఁ గటా! ౪

శా॥ బాలారిష్టము లెల్లఁ బాపుకొని యాపద్బాలగడ్డాల స
చ్చీలన్ బాలన్ జంపుకొంట ఘనమే చేసెఁత, నాకున్న క
ష్టాలన్ దీనత నష్టమయ్యెడిని విస్పష్టంబుగాఁ గాన నా
కాలం జేయియు నాడునంతవఱ కీకల్యాణిఁ బోషించెదన్॥ ౫

ఉ॥ పంచదశాబ్దముంద నను భ్రాంతి వరించి తదాది నాకదన్
జంచలగాకవర్తిలెడి సత్కవితాసతి దానియందున
న్గాంచిన పత్రికాసుతయె నా ప్రకృతంపుఁగుటుంబ, మిద్దిపో
షించుకొనంగఁగల్గునెడఁ జేయరె నల్లకుథంబు లల్లనన్,

శా॥ చందాదారులు! పోషకుల్! మఱియు నోసాహాయ్యకారుల్ వినుం
డిందగ్గూడ మదీయమౌ మనవి, నాయం దాదరంబుంచి యీ
దుందుభ్యబ్దము యాదిగాఁగ మరలం దోతెంచు నీపత్రికన్
సందేహింపక స్వీకరించుచును మీచందాలఁ బంపించుఁడీ॥

కం॥ కొందఱు గతవత్సరముల చందాలే యీయకుండ జరుపుచునున్నా
రందఱు కృపతోఁ దమతమ చందాలంపించుకొనుచు సాయంపడుఁడీ॥ ౬

కం॥ నాగరఖండంబు కథాభాగంబే యాదిగాఁగఁ బ్రచురించితిమున్
లోగడపద్యములన్నియు బాగుగఁ బ్రకటీకృతములు పరికించుఁడిటన్ ౭

—* అంటరాని వాళ్లు *—

రాజమహేంద్రవరపుర నిమ్నజాత్యుద్ధరణసంఘమువారగు పాలకోడేటి గురు
మూర్తిగారును వల్లాప్రగడ ప్రకాశరాయఁడుగారును "నంటరాని వాళ్ళు" అను
శీర్షికగల యొక కరపత్ర మచ్చటచ్చటం బంచిపెట్టించుచున్నవారు. వీరే గాఁవోలు
"శివరాత్రిదినములలో రాజమంద్రియందలి కోటిలింగక్షేత్రమునకున్న శివాలయమునకు
పంచములు పెక్కుమంది జాతీయగీతములను బాడుచు వచ్చిరి వారు నిరభ్యంతరముగ
లోనికిపోయిరి, [వారు పంచములని యెఱిగియుండియు బూజారి పూజాపాదుకలను
[శఠగోపము] వారితలపై నుంచెను, వారు స్వామికి ఫలపుష్పాదులర్పించిరి అచట
చేరియున్న వేలకొలఁది యాత్రికులందరును బ్రాహ్మణులును గూడ నందుల
కంగీకరించిరి. ఇతరదేవాలయములలోనికిగూడ వారిని రానిత్తురని తోచుచున్నది" అని
1923వ సం॥ మార్చి 8వ తేది యాంధ్రపత్రికలోఁ బ్రకటింపించియున్నవారు. ఇదివఱ
కీయస్పృశ్యతాదోష ముండఁబట్టియే మన మింగ్లీషువారి పరిపాలనములోఁ జిక్కికొని
యస్వతంత్రులమై స్వరాజ్యమును బడయఁజాలకుంటిమి. గోదావరీతీరస్థమగు కోటి
లింగేశ్వరాలయములోపలికే నిరభ్యంతరముగాఁ బంచములు పోయియుండఁగను బంచ
ములని యెఱిఁగియుండియుఁ బూజారి వారినెత్తిని రుద్రపాదములు పెట్టక శఠగోపము పెట్టి
యుండఁగను వారు స్వామికి ఫలపుష్పాదు లర్పించియుండఁగను నచటనున్న వేలకొలంది
యాత్రికులేకాక బ్రాహ్మణులుకూడ నందుల కంగీకరించియుండఁగను నిఁకమీఁద నితర
దేవాలయములలోపలికిఁగూడ వారిని రానిత్తురని మన నిమ్నజాత్యుద్ధరణసంఘమువారికిఁ
దోఁచుచుండఁగను నింకను స్వరాజ్యము వచ్చుట' కభ్యంతరమేమియున్నది. అది వచ్చి
పోయినకే. ఒక ఫలపుష్పాదులే యర్పించుటేల? తమ్ము నుద్ధరించుటకుఁగా నిట్టి సంఘ
ములే బయలుదేరినప్పుడభిషేకములు చేసినమాత్రమున నప్పంచములఁ గొట్టువారెవరు?
ఆహా! లోకమెంతపిచ్చిపోకను బోవుచున్నది ఎంతెంత మేధావుల కెట్టి తప్పుటూహలు
గలుగుచున్నవి. చిన్నపెన్నియు నుండఁగా స్వరాజ్యసంపాదనమున కంటరానితన మడ్డు
గంటించుటయా ప్రధానసాధనము?

"అంటరాని వాళ్ళు" అనుశీర్షికగల మనవారి కరపత్ర మొక్కింతపరిశీలింతము
ప్రథమ మంటరాని వాళ్ళో వాండ్రో రెండును బోధపడకున్నయవి. వాళ్లుఁ జెప్పుట
శాస్త్రముకాని వారలుకాదు. దీనిలో వీరికున్న భాషాజ్ఞానము స్పష్టపడియెడిని. ఆంధ్ర
భాషాజ్ఞానమే యిట్టులున్నప్పుడు సంస్కృతభాషాజ్ఞాన మంతకన్నను విలుప్తమయియే
యుండవచ్చును. ధర్మశాస్త్రములన్నియుఁ దద్భావములోనే కనుపట్టెడు. కూర్మపురాణ

మందలి యీవాక్యమును జూడుఁడు. శ్లో॥ చండాలపతితాదీంస్తు కామాద్యస్సంస్పృశే ద్ద్విజః, ఉచ్ఛిష్టస్తత్ర కుర్వీత ప్రాజాపత్యం విశుద్ధయే॥ చండాలాదులను గామతోనైనని స్పృశించిన ద్విజుఁ డుచ్ఛిష్టుఁడనియు నతఁడు ప్రాజాపత్యమను ప్రాయశ్చిత్తముఁ గాని శుద్ధుఁడు కాఁడనియు దీనియర్థము. స్మృతిరత్నము "ఛాయాం మంత్యశ్వపాకాదేస్స్పృష్ట్వా స్నానం సమాచరే"త్తను శ్లోకముచేఁ జండాలుర నీడను ద్రొక్కిననే స్నానమొనరింప వలెనని చెప్పుచున్నది. శ్లో॥ దృష్ట్వైవ కాక్యశ్వ చండాలాన్ ప్రతిలోమాం స్తథాముఖాన్, భుంజానోన్నుద్గిరన్ భుక్తం త్రిరాత్రే దేకతశ్శుచిః, ఉదక్యా మథ చండాల గ్రామమా కరకుక్కుటాన్, భుక్త్వాంతరే సమీక్ష్యైతాన్ జపే త్పూర్వోదితాఋచం, హోమే దానేచ యాగేచ యదేభి రవలోకితం, దైవేకర్మణి పిత్ర్యేచ తత్సర్వం పరివర్జయేత్॥ అనువాక్యములచే ముట్టుదానిని మాదిగవానిని సంకరుని జూచుచు భుజించి భుక్తాన్నమును గ్రక్కకయున్నవాఁడు త్రిరాత్రోపవాసముచేతను గ్రక్కినవాఁ డేకరాత్రోపవాసముచేతను శుద్ధుఁడగుననియు రజస్వలను జండాలుని గ్రామసూకరమును గుక్కుటమును భోజనకాలమునఁ జూచినచో మానస్తోకమనుఋక్కును జపింపవలెననియు హోమదానయాగకాలంబులయందును దేవపితృకార్యంబులయందును దదవలోకితమైన పదార్థములఁ ద్యజింపవలెననియు సంవర్తుఁడును "చండాలం పతితం ప్రేతం శ్వశూద్రాదీన్ రజస్వలాం, ఏతాన్నిరీక్ష్యభుంజానో వమిత్వోపవసేత్త్ర్యహా" యను శ్లోకముచేఁ జండాల పతిత ప్రేత శ్వ శూద్రాదులను రజస్వలను జూచుచుఁ గుడిచినవాఁడు వమనముచేసికొని మూఁడుదినము లుపవసింపవలెనని హారీతుఁడును నుడివియున్నారు. దిఙ్మాత్ర ముదాహరించితిమి కాని యిట్టి మహాఋషులవాక్యములు వేనవేలుగలవు. పూర్వకాలము వాఁడైవారో యైన యీఋషుల వాక్యము లీకాలమున కనుపయోగములు గావునఁ గాలమునుబట్టి ప్రకృతాచారములు మార్చుకొనవలెనని మన నవనాగరికులు చెప్పెదరు. ఆమహర్షులు త్రికాలపువారైనను భూతభవిష్యద్వర్తమానములగు నన్నికాలముల స్థితిగతులను దెలిసికొనఁగలిగియుండిరి, కృతత్రేతాద్వాపరయుగములగు తన్ముఖుల చతుర్యుగస్వరూపముంగూడ నెట్లు కనిపెట్టఁగలిగిరో యీవిధమగు సుదాహరణంబుగ నొక్క యాఖ్యానముం దిలకింపుఁడు.

స్కాందమహాపురాణము నాగరఖండము ౨౭ వ యధ్యాయము

చతుర్యుగస్వరూపము

ఋషయఊచుః॥ చతుర్యుగస్వరూపంతు మాహాత్మ్యం చైవసూతజ। ప్రియామంవద శ్రోష్యామ పరం కౌతూహలంహి నః॥ సూతఉవాచ॥ ఇదమర్థం పురాపృష్టో నారదేన

బృహస్పతిః॥ యథాప్రోవాచ విధేంద్ర తథావక్ష్యామి సాంప్రతం॥ పురాశక్రం
సమాసీనం సభాయాం త్రిదశైస్సహ। సహాశచ్యా సమాసీన ముపాసాంచక్రిరే సురాః॥
గంధర్వాప్సరసశ్చైవ సిద్ధవిద్యాధరాశ్చయే। గుహ్యకాః కిన్నరా దైత్యా రాక్షసా
ఉరగాస్తథా॥ కలాః కాష్ఠా నిమేషాశ్చ నక్షత్రాణి గ్రహాస్తథా। సాంగావేదాస్తథా
మూర్తా స్తీర్థా న్యాయతనానిచ॥ తథాచక్రుః కథాశ్చిత్రా దేవదానవరక్షసాం। రాజ
ర్షీణాం పురాణానాం బ్రహ్మర్షీణాం విశేషతః॥ కస్మింశ్చిదథసంప్రాప్తే ప్రస్తావే
త్రిదశేశ్వరః। పప్రచ్ఛ వినయోపేతో విప్రశ్రేష్ఠం బృహస్పతిం॥ భగవన్ శ్రోతు
మిచ్ఛామి ప్రమాణం యుగసంభవం। మాహాత్మ్యంచ స్వరూపంచ యథావద్వక్తుమ
ర్హసి। బృహస్పతిరువాచ॥ అహం తే కీర్తయిష్యామి మహాత్మ్యం యుగసంభవం। యత్ప్ర
మాణం స్వరూపంచ శ్రుణుష్వావహితస్సితః॥ అష్టావింశతిసహస్రాణి లక్షా స్సప్తద
శైవతు। ప్రమాణేనకృతిః ప్రోక్తం యత్ర శుక్లో జనార్దనః॥ చతుష్పాదస్తథాధర్మ స్సు
సంపూర్ణా వసుంధరా। కామక్రోధవినిర్ముక్తా భయద్వేష వివర్జితాః॥ జనాశ్చిరాయు
ష స్తత్ర శాంతాత్మానో జితేంద్రియాః। పంచతాళప్రమాణాశ్చ దీప్తిమంతో బహు
శ్రుతాః॥ తత్ర షోడశసాహస్రం బాల్యత్వం జాయతేనృణాం తతశ్చ యౌవనం ప్రోక్తం
ద్వాత్రింశ చ్చైవ దేవహి॥ తతః పరంచ వార్ధక్యం శనై స్సంజాయతేనృణాం। లక్షాంతే
మరణంయావ దన్యేషా మధికం క్వచిత్॥ తత్ర సత్వాశ్చ యేకేచి త్పశవః పక్షిణో
మృగాః। దైవీంవాచం ప్రజల్పంతి నవిరోధం వ్రజంతిచ॥ క్రీడంతి సహతైస్సర్వా బిడా
లా మానుషైస్సమం। పంచాశన్నైర్మృగానిత్య ముల్కాశ్చాపి వాయసైః। అకృష్టా
చమహీ సస్యం జనయ త్యతిభూరిశః। వ్రీహిముద్గయవప్రాయం సుస్వాదు బలవృద్ధి
దం॥ సర్వర్తు ఫలినోవృక్షా స్సపుష్పఫలధారిణః। సుపత్రాః కంటకైర్హీనాః కల్పపాద
పసన్నిభాః॥ ధేనవశ్చ ప్రయచ్ఛంతి వాంఛితం స్వాదుసత్పయః। సర్వేష్వపిహి కాలేషు
భూరిసర్పిః ప్రదంనృణాం॥ నతత్రవిధవానారీ జాయతే నచదుర్భగా। శాకవంధ్యా
సుతైర్హీనా నచ శీలవివర్జితా। యథాజన్మ తథామృత్యుః క్రమాత్సంజాయతేనృణాం।
నవీక్షతే పితా పుత్రం మృతం క్వాపి కదాచన॥ నపౌత్రత్వంచలోకానాం మృతానాం
తత్రజాయతే। నచాపినరకేవాసో నచ రోగవ్యథా క్వచిత్॥ వేదాంతగా ద్విజాస్సర్వే
నిత్యం స్వాధ్యాయశీలినః। వేదవ్యాఖ్యానసంప్రాప్తా బ్రహ్మజ్ఞానవిచక్షణాః॥ క్షత్రి
యాశ్చాపి భూపాల మేకం కృత్వా సుభక్తితః। తదాజ్ఞయా ప్రభుంజంతి మహీం
ధర్మేణ నిత్యశః॥ వైశ్యా వైశ్యజనార్హాణి చక్రుః కర్మాణిభూరిశః। పశుపాలనపూర్వాణి
క్రయవిక్రయజానిచ। ముక్త్వైకాం ద్విజశుశ్రూషాం నశూద్రా స్తత్రచక్రిరే కించిత్క
ర్మ సురశ్రేష్ఠ శ్రద్ధయా పరయాయుతాః। నతత్రచాంత్యజో జజ్ఞే నచ సంకరసంభవః।
నాపవిత్రో నవర్ణానాం పంచమోదృశ్యతేభువి॥ యజనం యాజనం దానం వ్రతం నియ
మమేవచ। తీర్థయాత్రాం నరా స్తత్ర నిష్కామా ఏవకుర్వతే।। ఏవంవిధం సహస్రాక్ష మయా
తేపరికీర్తితం। ఆద్యం కృతయుగం పుణ్యం సర్వలోక సుఖావహం।। స శే ష ము.

దుర్గాస్తవము.

శా॥ శ్రీమచ్ఛంభు కటాక్షవీక్షణమునన్ జెల్వార్పు దేవేరివై
వామాంకంబున నిల్చి సర్వజగతుల్ బాలింపఁ ద్రుంపంగను
ద్దామ ప్రౌఢిమ సృష్టిఁ జేయు దగుచున్ త్రైలోక్య సంపూజ్యమా
త్రైమూర్త్యాకృతిగాంచఁ జాలగున దుర్గా! భక్తసంరక్షిణీ! 1

మ॥ అరవిందాసన వాసవాదిసుర పూజ్యంబై విరాజిల్లు నీ
చరణాబ్జంబుల నెమ్మదిన్ దలఁచమిన్ బండాలుఁడై పుట్టి యీ
ధరణిన్ దుఃఖపయోనిధిన్ మునిఁగి నీ దాసాత్ముఁడై నిచ్చలున్
గరమున్ బాధలనొందునన్ బ్రోవవే దుర్గా! భక్తసంరక్షిణీ!! 2

మ॥ నళినోద్భూతసురాధినాథముఖనానాదేవ సంపూజ్య మం
గళపాదాంబుజ ఘోరకిల్బిషమహారణ్యస్ఫారడిండీర సం
కలితోత్తుంగతరంగసంగతరసార్ద్రాంతాబుధిన్ మున్గువా
రలకున్ దెప్పునఁ బ్రోచె నీ పదయుగ దుర్గా! భక్తసంరక్షిణీ!! 3

మ॥ నవరాత్రంబులు పోరుసల్పి వేడి నానాదేవ మౌనీంద్ర మా
నవసంఘంబులు సంతసింప, దితిసంతానంబు శోకింప నీ
వవలీలన్ మహిషాసురప్రముఖదుష్టశ్రేణి మర్దించి సూ
రవిరోధిన్ ముదమొందఁ జేసితివి దుర్గా! భక్తసంరక్షిణీ!! 4

మ॥ హిమశైలంబున భక్తిసంస్ఫురిత భృంగీనందికేశోత్తర
ప్రమథాధీశులు గొల్చుచుండఁగను సంప్రాప్తోజ్జ్వలాఖండ భ
క్తిమయాంతఃకిరణాభ్యుదంబయి భవద్దివ్యత్వకటాక్షేక్షణా
హామయయోగా నొసరించినావు పద దుర్గా! భక్తసంరక్షిణీ! 5

మ॥ హరిపాదోద్భవ పాపభంజని త్రిలోకైకప్రభావాఢ్యయౌ
సురకల్లోలిని ప్రీతిమీఱఁగ జటాజూటంబునన్ దాల్చె శం

కరుడంచుం మదిఁ గోపగించి తుదకున్ గౌరి సంపూజ్యమా
వరభాగంబున నిల్పినావు కద దుర్గా! భక్తసంరక్షణీ! ॥ 6

మ॥ అరివర్గంబునకున్ జగత్త్రయి నసాధ్యంబైన దుర్గంబు; దు
ర్భరదుఃఖానలకీలికాతతికిఁ గుంభద్రోణపాతంబు బం
ధురపాపాటవికిన్ గుఠారము భవత్ స్తోత్రార్హ నామంబదే
కరణిన్ వీడఁగ భక్తుఁడోపు మది దుర్గా! భక్తసంరక్షణీ! ॥ 7

శా॥ శ్రీకాంతుండును భారతీరమణుఁడున్ శేషాహిసోమాదులున్
నాకాధీశ్వరుఁడాదిగాఁ గలుగు నానామర్త్యులున్ సర్వదా
ఏకన్ నీపదసేవలన్ సలుపుచున్ వేయాఱు మార్గాన నీ
యాకారంబుఁ గనంగఁ గోరెదరు దుర్గా! భక్తసంరక్షణీ! ॥ 8

మ॥ పతి యజ్ఞానకుఁ బిల్వలేదనుచుఁ గోపంబంది దక్షప్రజా
పతియజ్ఞంబును భంగపుచ్చి నిజరూపంబున్ విసర్జించి పా
ర్వతివై జన్మమునొంది శంకరుని పార్శ్వంబందునన్ నిల్చినీ
వతులఖ్యాతినిఁ గాంచి నావు కద దుర్గా! భక్తసంరక్షణీ! ॥ 9

శా॥ ప్రాణాపాయకరంబునై కనుగభీరాకారదుస్సాధ్యమై
నానాకష్టభయాలవాలమగుచున్ గప్పట్టురోగాళికిన్
నీనామస్మరణాదికంబు లరయన్ దివ్యౌషధంబంచు లో
కానీకంబులు వల్కుచుండు గద దుర్గా! భక్తసంరక్షణీ! 10

శా॥ కల్పాంతంబున ధాతనచ్యుతుఁడు నాకం జాతునిన్ భోగిరాట్
తల్పం బాభుజగేంద్ర తల్పము సముద్రం బా సముద్రంబు న
త్యల్పం బాభవదీయశక్తిలవ మెయ్యం దాల్చెడిన్ ఏదు సం
కల్పం బాత్తఫలోదయంబు కద దుర్గా! భక్తసంరక్షణీ! 11

మ॥ అరవిందాక్షుఁడు యోగనిద్రఁగని క్షీరాంభోధినుండంగ నా
సరసీజాక్షుని నాభిపద్మమున నిస్సాహాయ్యతన్ బొల్చు నా
యరవిందాసనుఁ డాత్మలోన జగదంబా? యంచుఁ బ్రార్థించి నీ
కరుణాపాత్రుఁడు కాఁడె మున్నరయ దుర్గా! భక్తసంరక్షణీ! 12

మ॥ అనయంబున్ భవదీయపాదయుగళ ధ్యానైక చింతామహా
ర్ణవరాశిన్ బడి మున్గి తేలుచు యశోవాల్లభ్యమున్ దాల్చినీ
ఘనసాయుజ్యముఁ జెందగోరని మహాకష్టాత్ముఁ డెందేనియున్
గనుగోఁగల్గునె? మూడులోకముల దుర్గా! భక్తసంరక్షిణీ! 13

మ॥ భవదీయోజ్జ్వల సత్కృపాకలనచే బ్రహ్మాచ్యుతేశుల్ సము
ద్భవమున్ జెంది జగంబులన్ దగ సృజింపం బెంప ద్రుంపంగ శ
క్తివిశేషంబులఁ గాంచి మించి ఘనకీర్తిం జెంది లోకంబులం
దవలీలన్ జరియింతు. రెల్లపుడు. ! దుర్గా! భక్తసంరక్షిణీ ! 14

మ॥ నినుఁ బూజించెడి వారలెల్లరు భవానీ! సర్వసంపత్తులం
గని మోదాంబుధి నోలలాడుచు లసత్కల్యాణముల్ గాంచి స
మ్మనమం దింతయుఁ జింతలేక సతముగ మాహేంద్రభోగంబులం
దవయంబున్ దులదూఁగుచుందురఁట దుర్గా! భక్తసంరక్షిణీ! 15

మ॥ ధనహీనుండును మానహీనుఁడును నీ ధాత్రీతలంబందు జీ
వనమున్ జేసిన యట్టిమానవుఁడున్ భావింపఁగాఁ దుల్యులం
చును లోకంబులు పల్కఁగాని భవదస్తోకాంఘ్రిపద్మములన్
గని పూజించెను నెట్టిడేఁ ఘనుఁడు దుర్గా! భక్తసంరక్షిణీ! 16

మ॥ అతిదుఃఖాన్వితమా భవార్ణవమునం దల్లాడుచున్ ధాత్రి నే
గతియున్ గాంచఁగలేక మోహలతలన్ ఖండింపఁగాలేక వి
శ్రుతమా నీదగు నామమంత్రమునకున్ జోటీయఁగాలేక దు
ర్మతియై భారిణి నిల్చు మానవుఁడు దుర్గా! భక్తసంరక్షిణీ॥ 17

మ॥ అవనిన్ గల్గిన సర్వమున్ దనకు నిత్యంబంచు లోనమ్మి మో
హవశుండై పడరానికష్టములయం దాసక్తిమైఁ జిక్కి యెం
దు వివేకం బిసుమంతయున్ గనక దృప్తుండై నినున్ వేడకే
యవలీలన్ జరియించు మానవుఁడు దుర్గా! భక్తసంరక్షిణీ॥ 18

మ॥ గృహ మన్నన్ రజతాద్రి సేవకులు దేవేంద్రాదిదిక్పాలకుల్
బహుళఖ్యాతులు పుత్రకుల్ ధవుఁడు విశ్వస్తుత్యచారిత్రుఁ డెం

దు హితంబున్ సమకూర్చు పావనివి భక్తిం దట్టి నిన్ గొల్చుచో
వహాహా! పొందకపోవునే సుఖము దుర్గా! భక్తసంరక్షిణీ! 19

మ॥ స్థిరచిత్తంబున నిన్ను నెల్లపుడు సంసేవించుభక్తుండు దు
ర్భరమైనట్టి తాపాళి ...తికాబద్ధాత్ముఁడై రేబవల్
నరకంబందునఁ గష్టముల్ పడక కైలాసంబునన్ నిత్యుఁడై
కరమున్ సౌఖ్యము ... దుర్గా! భక్తసంరక్షిణీ! 20

శా॥ సర్వవ్యాపకమైన నీ మహిమమున్ జర్చింపఁగాఁ జాల రా
గీర్వాణుల్ సహితంబుగా నిఁక నెక్కొనంగ శక్యంబె యో
సర్వజ్ఞే! భవసాగరంబునను సజ్జత్వంబునన్ మున్గు నీ
గర్వాంధోద్ధతులన్ ముముక్షులను దుర్గా! భక్తసంరక్షిణీ! 21

మ॥ అరయన్ భైక్షుకవృత్తి జీవనము నిత్యావాస మొప్పంగ దు
ర్భరభూతాయుతరుద్రభూమి భుజగవ్రాతంబు భూషాళి యం
బర మొంచన్ బులిచర్మ మస్థిచయ సంఘాతంబు నీనాథుకుం
గర మైశ్వర్యము లందుచుంటిగద దుర్గా! భక్తసంరక్షిణీ! 22

మ॥ లయకాలంబున భవన్మనోహరము నిర్లక్ష్యంబు పుట్టింప దు
ర్జయకంఠాస్యము ... సకలత్రైమండలీజీవనా ౨౨
భయదాళీలను నీదుశూలము భవద్భక్తాళికిన్ నీనమో
వ్యాయమొంచన్ జనియించునే భయముం దుర్గా! భక్తసంరక్షిణీ! 24

మ॥ చతురామ్నాయరసప్రసారము భవచ్చారిత్ర మెన్నంగ సం
చితసర్వోదనిమద్రిహాస్యకరసాక్షిణప్రభావంబు వి
శ్రుతమా నీదగు నామమంత్రము విరాడ్రూపంబు నీశక్తి నీ
యతులప్రజ్ఞ నుతింపగాఁ దరమె దుర్గా! భక్తసంరక్షిణీ! 25

మ॥ జ్వలనజ్వాలలు నేత్రయుగ్మమున దుర్వారప్రభావంబునన్
బ్రిలయార్కప్రతిమానమై వెలుఁగ; గర్జాధ్వానసంఘట్టనల్
దళమై మింటను మారుమ్రోఁతలిడ దైత్యధ్వంసనమున్ జేయు నీ
ప్రళయాకారము లోకభీకరము దుర్గా! భక్తసంరక్షిణీ! 26

॥ నాగరఖండము. ॥

ప్రథమాశ్వాసము.

ఉ॥ శ్రీలలనామనోహరుఁడు శేషముఖప్రకరంబునుండి యు
ల్లీలలు భక్తకర్ణయుగళీమధురంబులు సేయుచుండు నా
బాలశశాంకమౌళి పరిపాలిత సర్వసుపర్వపాళి స
చ్ఛీలుఁ బరాంకుశప్రభువు శ్రీసను సేతు నొనర్చుఁగావుతన్॥ ౧

ఉ॥ వారనిభక్తిఁ దన్నుఁ బ్రతివత్సర మాశ్వయుజంబునందు స్వా
గారములోననిల్పి సరిగా నవరాత్రములన్ యథోదితా
చారముపై యజించుచు లసద్యశముల్ గడియించుచున్న యా
డారవిభుం బరాంకుశు మృడాని శుభోజ్వలుఁ జేయుఁగావుతన్। ౨

శా॥ తానే యీ సకలప్రపంచమును శ్రద్ధం బ్రోచువాఁడౌటఁ ద
న్నే నాఁడున్ బహుభక్తిపూర్వకముగా హృత్పీఠికన్నిల్పి యెం
తే నేమంబునఁ గొల్చు యాదవరధాత్రీనాథు నట్టింట ల
క్ష్మీనారాయణుఁ డుండుఁగాతఁ గడులక్ష్మీవత్త సంధించుచున్॥ ౩

చం॥ హరికిని నద్రిజాపతికి నాలయము ల్రచియించి నిచ్చలున్
విరివిగఁ బూజసేయునని వేఱతలంపక భారతీమనో
హరుఁడు నిజాధికారపరుఁడై కరుణించి పరాంకుశావనీ
శ్వరునకొసంగుతన్ విబుధసంస్తవనీయ కళాయురున్నతుల్॥ ౪

చం॥ గణపతిమున్నుగాఁగ బలుఖ్యాతివహించిన సర్వదేవతా
గణములుగూడ స్వీయపదకంజము లెల్లపుడున్ భజించు మా
గణపవరాధినాథు నఘకార్యవిరోధుఁ బరాంకుశప్రభున్
ఘృణమెయిఁ బ్రోచుఁగాతమని కీర్తనచేతుఁ దదంఘ్రిపద్మముల్ ౫

ఆ॥ మొదల నన్నివండు సదమలహృదయుఁడై శబ్దజాలమెల్లఁ జదువఁజేసి
అట్టి సూపనామశాస్త్ర్యయకంజాతరవి సుదర్శనాఖ్యకవి నుతింతు, ౬

ఉ॥ పేరిమను గావ్యనాటక పరిజ్ఞత గల్గఁగఁజేసినట్టి యా
రామడుగన్వయోపవనరాజవసంతుల ధీసుమంతులన్
వేమఱు రామకృష్ణ వరవేంకటనామక బుద్ధిమంతులన్
నామదిలోపలన్ మిగుల నమ్మి చరింతు నఘాగ్నిశాంతులన్, ౭

సీ॥ ధర బరోడాది నగరరాజసభలందుఁ జాలవిద్యలఁ బరీక్ష నెసఁగ డొసఁగ
తర్కకర్కశులైన దండిపండితులేని వెఱచి యెవ్వని మోల వినతులైరి
విసువులేక యెవండు విద్యార్థిపరులచేఁ బొరయుల్పదవించి పడసె ఖ్యాతి
ప్రకరణాంతము తర్కపాఠంబు నాచేతఁ జేయించి యెవ్వాఁడు శ్రేయమొసఁగె
అట్టి బుధలలామ నఖిలగుణస్తోమ మహితవాదకర్త మనుజభీము
దోనెపూడి వంశపానీయనిధిసోము నతియొనర్తు విశ్వనాథనాము, ౮

క॥ ఆదికవిని వాల్మీకిని నాదిని గొనియాడి పిదప నాదిమభాషా
హ్లాదులయినట్టి శాక్తేయాది మునీశ్వరులకెల్ల నంజలిసేతున్ ౯

క॥ నిరతముఁ గొనియాడెద నే దురితోరుతమోనిరాసు ధూర్జటిదాసున్
తరుణరవిబింబభాసున్ విరచితనిఖిలేతిహాసు వేదవ్యాసున్॥ ౧౦

ఉ॥ ఆర్యమతంబటంచు మఱి యట్టులె బ్రహ్మసమాజమంచు దు
ర్వార్యములౌ మతంబు లెటువర్వెడి నెయ్యెడ నట్లు పూర్వమున్
భూర్యఘకారులైన మతముల్ తెగటార్చినయట్టి శంకరా
చార్యుని సన్నుతింతు హృది సంస్థితుఁజేసి యభీష్టసిద్ధికై, ౧౧

శా॥ వేద్యంబౌ విషయంబులెల్ల సరవిన్ విస్పష్టమౌనట్లుగా
సాధ్యంబైతగు నాల్గువేదములకున్ వ్యాఖ్యానముంగూర్చి స
ద్విద్యావత్త్వముఁ జూపి యెల్లకడఁ దన్ విఖ్యాతిగన్నట్టి శ్రీ
విద్యారణ్యయతీంద్రు సంఘ్రియుగళిన్ వేమాఱు లర్చించెదన్, ౧౨

తే॥ ధర సరస్వతి పురుషావతారమనఁగ ఖ్యాతిగాంచిన సవిలాసుఁ గాళిదాసు
వినుతశోభారవిని భారవిని స్మరించి తక్కసంస్కృతకవులకు మ్రొక్కలిడుదు, ౧౩

ఉ॥ నన్నయఁ దిక్కయజ్వ నెఱనన్ మఱి నాచనసోమునిన్ వధా
నోన్నతుధర్మభాస్కరు మనోజ్ఞులఁ బోతన భట్టుమూర్తిఁ బె
ద్దన్నఁ దెనాలిలింగసుధి నప్పకవిం గొనియాడి వెండియున్
జెన్నలరారు నాంధ్రకవిశేఖరులందఱ సన్నుతించెదన్, ౧౪

ఆ॥ భట్టుమూర్తిపిదప బళిబళియన జనుల్ శతవధానవిధిని క్షితితలమున
తెలియఁజేసినట్టి విఖ్యాతు నమ్మాడభూషి వేంకటార్యుబుద్ధిఁదలఁతు ౧౫

సీ॥ బహురాజసంస్థాన భాస్వద్గజారూఢులై పూజలందిన యలఘుయశులు
బందరుహైస్కూలు ప్రతిపిల్లనికిఁగూడఁ గైత నేర్పినయట్టి ఘనకవీశు
లాంధ్రమండలమందు నవధానులకునెల్లఁ దారిఁజూపినయట్టి సూరివరులు
చదువ నేర్పినయట్టిజనుఁడెల్లఁ దమ గ్రంథములఁ బట్టఁజేసిన లలితకవిను
లస్మదభిధాన మిద్ధాత్రివ్యాప్తమగుట ఖ్యాతమైయున్న యట్టి తేజోతిశయులు
పరఁగ తిరుపతివెంకటేశ్వరులు భక్తిఁ గోరి నాచేయు నతులు గైకొందురుగాక, ౧౬

కం॥ కవితావిషయమునం గల వివిధములగు సందియముల వేదీర్చెడి బం
ధువు నా శిష్టాహ్వాన మత్కవికిఁ గృతజ్ఞుండనగుచుఁ గరములమోడ్తున్, ౧౭

చం॥ కుకవినిరాసమంచు నెవొ కొందఱు పద్యములన్ లిఖింతు రే
లొకొ స్వకృతప్రబంధముల, లోపములుండినఁ జూపుచుండరా
కుకవులు, వారు సత్కవుల, కుత్సితబుద్ధిని లేనితప్పులన్
బ్రకటనఁజేయువారు కవిబంధులు, వారిఁ దలంప నేటికిన్ ౧౮

వ॥ అని యిట్లు కృతిపత్యాశీఃకరణంబును నభీష్టదేవతా గురు కవిచరణ
స్మరణంబునుం గావించి కృతినాయకు వంశానుక్రమంబు వివరించెద, ౧౯

సీ॥ వేదశాస్త్రశ్రౌతవిద్బ్రాహ్మణావృత ధర్మపుర్యాదు లెద్దానఁగలవు
ప్రజలు పూర్వాచారపరులౌచు వర్తింతు రెచట సమాయికవృత్తితోడ
ప్రతిమానిసికిని దేవబ్రాహ్మణులయెడ భక్తివిశ్వాసము ల్వరఁగు దేన
దేశముఖ్ దేశాహి దేశపాండ్యాదుల ధర్మనిష్ఠయు నుదాధారభూత
మెందుఁ జిన్నపెద్దలెల్లరుఁ బరమార్థచింతగలిగియుంద్రు స్వాంతములను
ఆ నిజాము రాజ్యమంతకు హైదరాబాద రాజధాని పాపహాని, ౨౦

సీ॥ ఏరాజ్యమందున నింకను జనులకుహోణవాక్పాండిత్య మమరదయ్యె
ఏరాజ్యమందున నింకను దలచుగా సంఘ సంస్కృతులంచు సాగకుండె
ఏరాజ్యమందున నింకను ద్విజులు కర్మభ్రష్టులగుటకుం బాలుపడరు
ఏరాజ్యమందున నింకను బ్రజకు బ్రహ్మద్వేష ముద్భవంబగుటలేదు
ఇంక నేరాజ్యమందున నెల్లజాతు లొకటిగాఁజేయు మదిదీక్ష లూనఁబడవు
అట్టి రాజ్యానకంతకు హైద్రబాద తాఁ బ్రధానపురంబౌచుఁ దనరు ధాత్రి, ౨౧

సీ॥ స్నానసంధ్యాద్యనుష్ఠానతత్పరులౌచుఁ బొలుపారుచుండెడి భూసురులును
ఘనమైన జాగీరు లనుభవించుచుఁ జాలఁ బ్రబలియుండిన రాజబంధువులును
కోటికిం బడగెత్తి గురుదేవభూసురవరులఁ బూజించెడి వర్తకులును
అగ్రిజాతి సమర్చనాదరయుతితోడ నెసఁగుచుండెడి బ్రాహ్మణేతరులును
భర్తృశుశ్రూషణాసక్తి పరమభక్తిగలిగి వర్తించు సత్కులకామినులును
గలిగి సంపూర్ణభోగభాగ్యములతోడ భాగ్యనగరంబునా హైద్రబాద చెలఁగు, ౨౨

కం॥ ఆపురికిఁ దిరియోజనములదాపున యాడవరనువఁగఁ దగుమాత్రిపురూర్
దీపించుచుండుఁ బెక్కురు కాఁపులతోఁగూడి ప్రేక్షకప్రియతమమై, ౨౩

ఆ॥ అలఘుతరములైన బలు తియ్యమామిడుల్ పలుగకంపు వడ్లపైరుగములు
చెఱకుతోఁట లనఁటిచెట్లును గలిగి యాపల్లె యొప్పుఁ గనులపండువగుచు, ౨౪

కం॥ తృణకాష్ఠజలసమృద్ధిని గణనీయంబగుచు నలఘుగౌరమున ధా
రుణిఁ దత్ప్రాంతపుటూళ్ళకు మణివలె నయ్యది ప్రకాశమానంబయ్యెన్, ౨౫

సీ॥ చతురాననాననసంభూతమై చాల వన్నెగన్న ప్రధానవర్ణమునకు
శ్రుతిపథమంబునం బరిగణనీయమై వాసిగాంచిన యాజ్ఞవల్క్యశాఖ
కనఘవర్తనుఁడైన యత్రిమునీంద్రు పవిత్రతమంబైన గోత్రమునకు
బ్రాహ్మణ్యంబు క్షాత్రంబుఁ బరిపూర్ణముగఁగల్గి వఱలు శ్రీబాకరాడ్వంశమునకు
కర మలంకారభూతుఁడై పరఁగునట్టి పెదహనూమంతరాయండు పేర్మి నందు
దేశముఖ్ గాఁగ నుండి స్వదేశవాసిజనములను ధర్మపథమున మనుపఁగలిగె, ౨౬

కం॥ నిరతాన్నదాతయగుచును హరిభక్తిసమాశ్రియమున నన్వహమును మై
మఱచియ వర్తించెను దద్ధరణీకాంతుఁడు మహాంతధన్యుఁడో కానీ, ౨౭

ఆ॥ చలిఁగొయన్నములకఁ జలిఁ నాఁగడ్డల బియ్యమును దినంబుఁ బెట్టఁబడెఁగ
మతిపురిఁ దద్గృహంబు నఁ ధ్యాహ్నకాతిథ్యమునకుఁ దూమెఁడుడికె ననుట యరుదె,

ఆ॥ అర్థమెల్లఁ గట్టి యన్నదానము కీర్తిచ్చెపెట్టుకొనుముఁ బుచ్చెఁ గాల
మంతకంతకధికమయ్యె నిజానుగ కాలెఁ డీయఁదగినయట్టి పన్ను, ౨౮

కం॥ మన్నింపక కొంపోయిరి తన్నగ భటులతని మంత్రిదెసకుం దుదకున్,
పన్నీయకున్న మనుజుం డెన్నటికేని బ్రదుకఁ బ్రాణ మెనయుఁగవలదే, ౨౯

ఆ॥ అయిన నేమియగును నత్యుత్కటంబునా పుణ్యపాపములకు భోగ్యఫలము
లిహమునందె యగుట నీతని నుత్కృష్టధర్మమే విపత్తుఁ దప్పఁజేసెఁ 30

సీ॥ రౌప్యచతుస్సహస్రప్రపూరిత చామీకర పాత్రము ముందు కానుక పెట్టి
కలధౌతసూత్ర సంకలితరాంకవ మెంతొ మిక్కుటంబగుభక్తి మీఁదఁగప్పి
నీటుగుల్కెడి మాది సిద్ధంపుమేలురా తలపాగ సందునం దానదార్చి
అంబారిఁ గూర్చిన హస్తిపై నృపునుంపు రదిండున కానఁ గూర్చుండఁబెట్టి
మంగళారావముల దెసలాక్రమింపఁ యాడపరమునకని పె నయ్యనఘు మరల
హైదరాబాదరాజ్యాన కంతటికిని నచివుఁడై వెలుఁగొందు శ్రీచందులాలు, 3౧

ఆ॥ అట్టిధర్మమూర్తి యాడపరంబునం బెద్దకాలముండి పృథివినేలె
సుపథులైన వెంకటపతి జగన్నాథరాయు లాత్మజాతులై యొసంగ, 3౨

కం॥ పెదవాఁడగు వెంకటపతి సదమలగుణయయినయట్టి సతి వెంకటమన్
మదిఁ గోరి పరిణయంబై ముదమునఁ బెక్కేండ్లు దేశముఖుగా నుండెన్, 33

కం॥ జాంబూనదాంబరాభరణంబులఁ దనియించి కవిజనంబుల యాడా
రం బేలఁగలిగెఁ బేర్మిఁ జిరంబు జగన్నాథరావు రహిఁ జినయయ్యున్ 3౪

కం॥ వెంకటపతి పృథ్వీపతి వెంకటమాఖ్యాకయైన విధుముఖివలనన్
వెంకటరామారాయఁ గళంకరహితుఁ గాంచె నిజకులము పూతముగాన్, 3౫

ఆ॥ అతఁ డనంతమాఖ్య నర్మిలిఁ బెండ్లియై క్రమము సుఖితఁ గొంతకాలమునకు
నాపెయందుఁ గనియె హనుమంతరాయు సచ్ఛాయు భూసురవ్రజవిధేయు, 3౬

శా॥ ఆర్యానాథపదారవిందభజనాయత్తైకసుస్వాంతుఁడై
మార్యోపాస్తి సమస్తశత్రుచయముల్ శోషింపఁగంజేయు, దా

చార్యానుగ్రహపాత్రితం బ్రబలి యాతష్మ్మజాని యత్యంత గాం
భీర్యౌదార్యములుల్లసిల్ల మనియుం బెక్కేండ్లు సర్వంసహన్, ౩౭

క౦॥ పరమార్థచింతచేతను నిరతము జపమును దపంబు నేమంబును నే
మఱకుండ విద్వదగ్రేసరులగు భూదైవతముల సద్గోష్ఠులతోన్ ౩౮

తే॥ నిత్యసంతర్పణంబుల నఖిలధనము వ్యయము సెట్టుచు రాజకీయముల నరయ
మిని హనుమంతరాయని కొనరె నకట! పదియునాలుగుపరులు నిర్బంధవిధులు, ౩౯

తే॥ శాక్తవీర్యార్జునోపాసకతయె లేక యంఘ మూర్త్యమసా(?)రబలమె కాని
యిన్నిసారులు మోక్షణంబే ఘటిల్లె, నహహ! యతని తపస్సత్త్వ యద్భుతంబు, ౪౦

శా॥ తాతంబోలెను నీతనిన్ గురుతి హైద్రాబాదపూర్ణైతి సం
ప్రీతుంజేసెను మేల్తురాయి మొద లర్పింపన్ నియోగించుచున్
దాతవ్యార్థముహెూ ద్వదాశతార్ధం బిచ్చి పంపించె ద
చ్చేతస్థుండగు ద్వాదశాత్మ యటులం జేయుంగ జేసేచుటన్, ౪౧

క౦॥ ఆయన వెంకటలక్ష్మీబాయిం బెండ్లాడి యాకెవలనను భీమా
రాయుడు మతియుం బరాంకుశరాయుడుసాం గనియె నిరువురం బుత్రకులన్, ౪౨

క౦॥ భీమునకెనయగు వన్నిట భీమారాయుండు, నతనిప్రియయగు రాధా
భామయు రాధాభామయు, తామరసభవుండు గూర్చె దాంపత్య మిటన్, ౪౩

క౦॥ ఇంకను బరాంకుశరాయుడు ప్రకటిత నిజశౌర్యధనుఁడు, పండితకవి క
ల్పకశాఖి, ధర్మసంస్థాపకుఁ, డాతనిసద్గుణములు బహుళము లెన్నన్, ౪౪

సీ॥ మోఁదికిం బఱతెంచు మేటిబెబ్బులినేని సంహరించెడు నెంతశౌర్యధనుఁడో
అయుధంబెత్తి పైకురుదెంచు నరినేని తాఁకి మార్కొను నెంతధైర్యనిధియొ
వేయాఱులేని వెచ్చదీయు కార్యంబుల దనుపుఁ డా నెంతయౌదార్యఖనియొ
మదిఁ దలంచిన యంతమాత్ర నెయ్యదియేని కావించు నెంతటికార్యవిదుఁడో
అంతవాఁడయ్యుఁ గురల వృథాభిమానకోపములులేక యప్పరాంకుశనృపుండు
పెద్దలం బెద్ద పిన్నలం బిన్నయగుచుఁ గీర్తినార్జించె గోపాలకృష్ణుమాడ్కి, ౪౫

క౦॥ తనవారలు పెఱవారలు నను భేదములేక దొసఁగు లగపడినపుడా
ననవాయకుండు శిక్షించును, సుగ్రీవాజ్ఞ యతనిసూక్తిలంపటన్, ౪౬

సీ॥ పుట్టుకచూతమా భువనప్రసిద్ధమై పరఁగుచుండినయట్టి ప్రథమశాఖ
ప్రభుతవీక్షింతమా బహుసంవసథములం దృష్టి నేలఁగఁదగ్గ దేశముఖత
భాగ్యంబుగందమా ప్రాసాదములనుండి యనుభవింపఁగఁజాలు నంతపాటి
భావమీక్షింతమా పలుమంది దనయింటఁ బోషింపవలెనన్న పోకగలది
వర్తనము గనుగొందమా ప్రస్తుతంపు సంఘసంస్కర్తనామకజనులరీతి
ననుసరింపని శ్రుతిహిత, మట్టిగుణము లరయనింకెన్ని యోగ్యల వతనియొద్ద, ౪౭

సీ॥ ఒక్కయాచకుఁడైన నూరకేపొమ్మనియెఱుఁగఁ డర్హపుభంగి నీవకుండ
ఒక్కబ్రాహ్మణుఁడైన నుచితంపుటీఁగిలో విడువఁ డాతిథ్యంబు నడపకుండ
ఒక్కపండితుఁడైన నొకటిరెణ్ణాళ్లలోఁ బనుపఁ డెంతయొకాల మునుపకుండ
ఒక్కవాసరమైన నూరుగాయలతోన పెట్టఁ డన్నము తృప్తిపెట్టకుండ
ఒక్కదీనాత్ముఁడైనను లెక్కసేయ కయుగఁ డాతని స్థితిగతు లరయకుండ
వాకరాజాన్వయాబ్ధి నిశాకరుఁడయి రమణనొప్పు పరాంకుశరాయనృపతి, ౪౮

క॥ దేవీనవరాత్రములని రావించిన వసుమతీసురప్రవరుల నీ
భూవిభుఁడు పౌర్ణమాసికి పావలనెనియును బనుపఁ డయ్యది యేమో, ౪౯

క॥ నవరాత్రములనియో మఱి శివరాత్రములనియొ యేవో చేయుచు నెల్ల
ప్పుడనీ దేవతలకు నిజభవనంబున నన్నమిడుటె పని యాతికక్ ౫౦

ఉ॥ ఏదినమందు భూమిసురు లిర్వురొ ముగ్వురొ నల్వురో సుప
ర్వోదన మారగించుటకు నుండియయున్నను బుట్టుపట్టులం
దేదొ ప్రయోజనార్థ మరుదేరిన వాఱలఁ దోడితెచ్చి నీ
భూదయితుండు బ్రాహ్మణులపొత్తున కెంత మొగంబువాచెగో, ౫౧.

సీ॥ నారికేళరసాల నారంగజంబీర ఖర్జూరముఖ ఫలాగములతోడ
సర్వర్తువికసిత చాంపేయమల్లికా పారిజాతాది పుష్పములతోడ
కర్కారుకూశ్మాండ కారవేల్ల పటోలికాముఖ వివిధశాకములతోడ
శృంగారమునకుఁగాఁ జేర్చిన యాయాయి రమణీయ వృక్షాంకురములతోడ

[illegible]

దేవామృతరసము

ఇది సిద్ధులచే నుపదేశానుసారముగా వనమూలికలచే తయారుచేయబడి మనుష్యులకు వచ్చు సకలరోగములదీర్చి యనేక యోగ్యతాపత్రికలును బంగారుమెడల్సులనుబొంది వేనవేలు విక్రయ మగుచున్నది. యేవ్యాధికిని పథ్యమక్కరలేదు.

యీదేవామృతరసముచే నివర్తించనివ్యాధి ప్రారబ్ధమొక్కటియేనని చెప్పవచ్చును. వెయేల నొక్కసారి దీని పరీక్షించి చూచిన మీకే సంశయముదీరును. యిదివరకనేకులు సంపూర్ణముగా శ్లాఘించికొనియాడిరి. యీయౌషధముచే నివర్తియైన వ్యాధుల నీక్రింద నుదహరించుచున్నాము.

1 ప్లేగు
2 కలరా
3 ఇన్ఫ్లూయింజా
4 విషజ్వరం
5 క్షయ
6 మేహము
7 కామెర్లు
8 పిత్తము
9 సన్నిపాతము
10 దగ్గుపడిశెము
11 ఉబ్బసము
12 వాతము
13 అజీర్ణం
14 భేదులు
15 సకలజ్వరములు
16 తలతిరుగుడు
17 పులితేన్పులు
18 బలహీనము
19 నోటికంపు
20 గుల్మం
21 స్త్రీకుసుమవ్యాధులు
22 పసిబిడ్డల ఉబ్బసము
23 నెత్తురుబంక విరోచనము
24 కోరింతదగ్గు, పొడిదగ్గు
25 రుతుశూల
26 కడుపుబ్బరం
27 మలబద్ధకం
28 వ్యాధిచేసంభవించు నపుంసకత్వము
29 పక్షవాతము
30 మాంద్యము
31 వాపు
32 మేహగ్రంధులు
33 తలనొప్పి
34 గుండెనొప్పి
35 కీళ్ళనొప్పులు
36 సెగపుండ్లు
37 రొమ్ముకుడి
38 నరుకుడుగాయం
39 మూసతీట, దురద
40 పొగగడ్డలు
41 బెణుకులు
42 చెడుకురుపులు
43 పంట్లనొప్పి, పుప్పిప
44 చెవిపోటు
45 మాడుపోటు
46 వ్రణములు
47 నెత్తురుగడ్డలు
48 తేలుకాటు
49 పిల్లలయందు కర్వాణి
50 ప్రారంభకుష్టు

1 వకటి మొదలు 30. ముప్పదివరకుండు వ్యాధులకు నీళ్ళు, పాలు, కాఫీ, షర్బత్ సోడా మొదలైనవాటిలో మూయిష్టము అనగా యెవనికేదియభ్యాసమో అది ఒకఔన్సుల యీయౌషధము రెండుమొదలు రోగాతిశయమునుబట్టి ఆరుయిబొట్లువరకు వేసి లోపలికి పుచ్చుకోవలసినది. 31 మొదలు 50 వరకుండు వ్యాధులకుపైన రాచిన 15 నిమిషములలో గుణమ నిచ్చును. కతిపవ్యాధులకు కొంచెము నిదానముగా గుణమునిచ్చునుగాని లేకపోదు. మెత్తని దవ్వులయందు రాచినపుడు మంటగా నుండుట కొంచెముబ్బుట మొదటిదినమునందు గలుగును వెంటనే నివర్తించును. మంటకు తాళలేనివారు మంచిగంధములో కలిపి వ్రాయవచ్చును.

మాంద్యము సన్నిపాతము కంటిపొరలకు తప్ప తదితర వ్యాధులకు అనగా కంటివ్యాధులకు రెప్పలపైవ్రాసిన చాలును.

పెద్దపెద్దయుద్యోగస్థులును డాక్టర్లును మాకనేక సర్టిఫికెట్లనిచ్చియున్నారు. గాన గుణమైనవెంటనే తమరును దయచేయగలందులకు గోరుచున్నాము. అన్నిచోట్లను యేజంట్లు కావలయును. మంచికమీషన్ యివ్వబడును. వివరమునకు గాని మందునకుగాని యీక్రింది విలాసమునకు వ్రాయుడు.

½ ఔన్సుబుడ్డి 1 కి రు 2—0—0.
¼ ఔన్సుబుడ్డి 1 కి రు 1—0—0.

దేవామృతరసం ఆఫీసు ప్రొప్రైటరు,
ములుకుట్ల నరసింహావధానులుగారు,
కరూరు, తిరుచినాపల్లిజిల్లా
లేక ములుకుట్ల లక్ష్మీనారాయణశాస్త్రిగారు

తనరు నితని గృహారామమునకుమధ్యను సిరికలకెక్కిందజరిగెను ముఖ్యదేవ
తాసమారాధనముల నెంతయును దృప్తినొందువానిద యరయంగనిహామునబరమును, ౫౨

చ॥ వితిగినవేళలు కట్టుకొన విప్రుల కన్నము బెట్టుపట్ల నీ
పురుషుని మున్ను చెప్పవలె, భుక్తికి వడ్డనచేయు గడ్డడా
పెరుగున మున్న దంగుళియుం, బెట్టవె కండ కళేబరంబునం
దరిగి తదేను తాసరము లందు భుజింపగంగల్గువానికిన్॥ ౫౩

శా॥ రాధన్ సత్యను బెండ్లియాడె మొదలారాజన్యుడుం దాద్యయా
రాధాబాయికి లక్ష్మిబాయి యను పేరం గూతురొక్కర్తయై
ప్లాధన్యాత్మయు నొక్కపుత్రుడగు ప్లోకంబు పెంపొందగా
నాధుంగూడి సుఖించుచున్నయది సన్మానించు చక్రిప్రజన్, ౫౪

ఉ॥ రెండవదైన సత్యకొనరెన్ సుతయుగ్మము గూతురొక్కతెయొ
క్కండదట రామరాయడను ఖ్యాతివహించెడు, భీమరాయడ
న్యుండుతత దుర్విసాధసుతయుగ్మమునందున వెంకుబాయి జ్యే
ష్ఠుండు ననంతలక్ష్మి వరుసం జినవాడు వరించి రక్మిలిన్. ౫౫

చ॥ భయమును భక్తి గల్గి పితపస్వని నుండిన యెల్లలౌకిక
క్రియలను జేసికొంచు బృథుకీర్తిగడించుచునుండె రడ్డయా
వయమిదు, లెన్నదేనియుం గనం బులికన్నను మేకపిల్ల లెం
దయిన జనింపబోవ, పటులోనెడ సంకరమేదియుండెడిన్, ౫౬

ఉ॥ భానుడు పొడ్పుగొండగనుపట్టకపూర్వమ లేచి శుద్ధమై
స్నానము సంధ్యయున్ జపము సద్గురుసేవన మన్నదేవతా
ధ్యానము దీపదానము యథావిధి భక్తిమెయిం బొనర్చు నా
పైవనుగాని తక్క పనిపాటలుచూడదు ఒక్కమారయిల్, ౫౭

క॥ యూడారవిభు పరాంకుశు మూడవసతి సత్య కొక్కనంద్దులకొడుకీ
రొుడే జననంబందిన వాడాతడుకూడ వంశవర్ధనుడగుతన్, ౫౮

వ॥ ఇత్యాది లక్షణలక్షితుండగు శ్రీ బాకరాజు పరాంకుశరావు దేశముఖున కభ్యుదయపరంపరాభివృద్ధిగా నా తెనిగింపంబూని శ్రీస్కాందమహాపురాణాంతర్గత నాగరఖండంబునకుం గథాక్రమంబు, ౫౯

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా భైల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగీరుదారుగారు, నవాబుపేట.

3 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

ఈనెల సొమ్ముచెల్లించిన చందాదారులు

౧ మల్లావఝ్ఝుల రాజగోపాలముగారు, భువనగిరి.

౨ కలువలపల్లి రంగనాథశాస్త్రిగారు, భాస్కరాచార్యులు, ఏలూరు

3 భాస్కరరాయని వెంకటరామయ్యగారు, వంగపల్లి.

౪ చావలి వెంకటకృష్ణయ్యగారు, వకీలు, నర్సారావుపేట

౫ తాడేపల్లి సంపూర్ణలక్ష్మీనారాయణగారు, వకీలు, నర్సారావుపేట

౬ మంచికంటి వెంకటరామయ్యగారు, కంట్రాక్టరు, నర్సారావుపేట

౭ మైలవరం వెంకటరామయ్యగారు, మునిసిపల్ హైస్కూల్ హెడ్మాష్టరు, నర్సారావుపేట

౮ దివాకరుని కుటుంబశాస్త్రిగారు, దుగ్గిరాల

౯ పెద్దిభట్ల కామేశ్వరరావుగారు, దుగ్గిరాల

౧౦ బెల్లంకొండ రామకృష్ణారావుగారు, పమిడిపాడు

౧౧ లంకా సుందరరామశాస్త్రిగారు, అంబాపురం

౧౨ శొంఠంరాజు కృష్ణారావుగారు, తుమురుగోడు

అభినవసరస్వతి

పత్రికాధిపతి :—జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఈసిరియొక మాసపత్రిక, ఇందుఁ బ్రాచీన నవీనాంధ్రప్రబంధములును తాత్కాలికవృత్తాంతములును విమర్శనములును విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును బ్రకటింపఁబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలికవ్యాసములవలనఁగలుగు నానందముగాక చందాదారులకు గొన్ని గ్రంథములుకూడ నలవడును. చందా సం॥ 1కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	అళ్లియాచార్యవిజయము	...	0	4	0
2	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
4	కంసవధ నాటకము	...	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]		0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
9	విగ్రహారాధనఖండనఖండనము	...	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]		0	4	0
11	సంగదోషము	...	0	8	0
12	గురిగింజ		0	1	0
13	పుళిందావివాహము [పత్రికాధిపతి]		0	4	0
14	వత్సలనీతిశతకము	...	0	1	0
15	శివానందలహరి [తంగొడ రామకృష్ణకవి]		0	4	0
16	లక్ష్మీవిలాసము [రాయసము వెంకటపతి]		0	4	0
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము]		0	8	0
18	పశ్యంపుశ్యం	,,	0	2	0
19	పశ్యశబ్దవిచారము	,,	0	2	0
20	పురశ్చరణము	,,	0	2	0
21	శంతనురాజచరిత్ర	..	0	14	0
22	రజస్వలావివాహఖండనము	...	0	8	0
23	వర్ణవ్యవస్థ	...	0	4	0
24	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
25	శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము	...	0	10	0
26	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	0	1	0
27	నూతనసంహిత-ఆంధ్రము	...	2	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,

గుంటూరు.